


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 10 మే 2025 పేజీలు 11

### చందానగర్ సెంట్రో చెప్పుల దుకాణంలో

# భారీగా అగ్నిప్రమాదం

- పక్కనే ఉన్న ఆర్‌కె కలెక్షన్ షోరూం పూర్తిగా దగ్ధం
- భారీగా ఆస్తినష్టం






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : చందానగర్లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఓ షాపింగ్ కాంప్లెక్స్లోని సెంట్రో చెప్పుల దుకాణంలో మంటలు అంటుకున్నాయి. నేమ్ బోర్డ్లో షార్ట్ సర్క్యూట్ వల్ల ఏర్పడిన మంటలు దుకాణానికి అంటుకున్నాయి. మంటలు వేగంగా విస్తరిస్తూ భవనం అంతా వ్యాప్తించాయి.సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే పనిలో ఉన్నారు. రెండు అగ్నిమాపక యంత్రాలతో ఫైర్ సిబ్బంది మంటలు అదుపు చేస్తున్నారు. మంటలు భారీ ఎత్తున ఎగిసిపడుతుండటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనలో చందానగర్ – లింగంపల్లి మార్గంలో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. చందానగర్ నుంచి మియాపూర్ ఆల్విన్ చౌరస్తా వరకు వాహనాలు నిలిచిపోయాయి. అసలే రద్దీ సమయం కావడం, దీనికి తోడు అగ్ని ప్రమాదం తోడవతంతో వాహనదారులు ఎటూ వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు.మంటలు అంటుకున్న దుకాణం పక్కనే సంతాన సఫల్య కేంద్రం కూడా ఉంది. షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగినట్లుగా పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. ఇప్పటివరకు ప్రాణనష్టంపై ఎలాంటి సమాచారం లేదన్నారు. ఆస్తినష్టం భారీగా ఉంటుందని భావిస్తున్నారు. మంటలు అదుపులోకి వచ్చిన తరువాత విచారణ జరిపిన నష్టాన్ని అంచనా వేస్తామని పోలీసులు తెలిపారు.మరోవైపు గతంలో కూడా ఈ దుకాణంలో అగ్నిప్రమాదం జరిగింది. ఆ సమయంలో షోరూం పూర్తిగా కాలిపోయింది. గత సంవత్సరమే మరమ్మతులు చేసి మళ్లీ షోరూం ప్రారంభించారు. అంతలోనే మరోసారి మంటలు చెలరేగి షోరూం పూర్తిగా కాలిపోయింది.

# కాప్రాలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాల జోరు

- అనుమతి ఒక్కటి నిర్మాణం మరొకటా...?
- అనుమతులు ఉంటే పెంట్ హౌస్ ఉచితం
- రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ నిర్మాణాలు
- కానరాని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు
- అక్రమాలకు పాల్పడ్డారనేనెపంతో గతంలో 22 మందిని తొలగించిన గ్రేటర్ కమిషనర్
- సర్కిల్ వ్యాప్తంగా ఎక్కడ చూసినా ఇదే తంతు
- దళారుల మాయలో ప్రజాప్రతినిధులు



కాప్రా, మేజర్ న్యూస్: కాప్రా సర్కిల్ పరిధిలో ఆయా డివిజన్ లలో నిబంధనలను ఉల్లంఘించి చేపడుతున్న నిర్మాణాలపై అధికారులు ఏలాంటి చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు గుప్పుమంటున్నాయి. సర్కిల్ వ్యాప్తంగా చూసినా బంపర్ ఆఫర్ కొనసాగుతుందనే దోరణి కనిపిస్తోంది. స్టిల్ ప్లస్ టు అనుమతులు ఉంటే చాలు పెంట్ హౌస్, అదనపు అంతస్తుల నిర్మాణం చేసుకోవచ్చు. కాప్రా సర్కిల్ పరిధిలో ప్రస్తుతం ఇదే తంతు కొనసాగుతుంది. ఏ బిల్డింగ్ చూసినా స్టీల్ ప్లస్ టు అనుమతులు పొంది,పార్కింగ్ సౌకర్యం కమర్షియల్ నిర్మాణం తోపాటు పెంట్ హౌస్ నిర్మాణం చేపడుతున్నారు.ఈ విషయం టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిసిన చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాప్రా, చర్లపల్లి, ఏఎస్ రావునగర్, హెబ్బీకాలనీ, మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఇదే తంతు నడుస్తోంది. మీర్ పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని ప్రధాన

మిగతా 2లో




# రోడ్డు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

## బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధికి పెద్ద పీట - మాగంటి గోపీనాథ్



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. నగర ప్రజలకు మౌలిక సదుపాయాలలో ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఉండాలన్న సంకల్పంతో అభివృద్ధి పనులకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఆ పార్టీ నగర అధ్యక్ష్యులు, శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ గుర్తు చేశారు. ఎర్రగడ్డ డివిజన్ ఓల్డ్ సుల్తాన్‌నగర్ బస్తీలో చేపట్టనున్న రోడ్డు అభివృద్ధి పనులకు మాగంటి గోపీనాథ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్

మిగతా 2లో

# కాప్రాలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాల జోరు



**మొదటి పేజి తరువాయి :**రహదారిపై భారీ బహుళ అంతస్తు నిర్మాణం కొనసాగుతున్న అధికారులు, సిబ్బంది అటువైపు వెళ్ళు దాఖలాలు లేవు.మరోపక్క పద్మశాలి టౌన్ షిప్,ఈసీనగర్ తో పాటు పలు కాలనీల్లో స్టీల్ ఫ్లస్ టు అనుమతులు తీసుకుని అదనంగా మరో అంతస్తు, పెంట్ హౌజ్ నిర్మాణాలతో పాటు రెసిడెన్షియ్ సాగిస్తున్నారు. ఇందుకు అధికారులు మున్సిపల్ సిబ్బందితో పాటు పలువురు ప్రజాప్రతినిధుల అండదండలు మెండుగా ఉండటంలో ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఎవరికి వారే అక్రమ నిర్మాణాలను చేపడుతుంటే, నియంత్రించే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజస మని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇదేమంటే ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరుగడం లేదా ? మేము నిర్మిస్తే తప్పేమిటీ అని ఎవరికి వారే సమర్ధించుకుంటున్నారు. ఇందుకు మున్సిపల్ సిబ్బంది భవనానికే రేటు చొప్పున వసూలు చేసుకుని చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇందులో చైన్ మెన్ లు కీలక పాత్ర పోసిస్తూ ఉల్లంఘనలకో రేటు చొప్పున వసూలు చేసుకుంటున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.





ప్రభుత్వ ఆదాయానికి గండి కాప్రా సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసినా సెల్ ఫ్లస్ టు అనుమతులు పొంది అదనపు అంతస్తుల నిర్మాణాలు చేపట్టుకుంటూ పోతే ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. పెంట్ హౌస్ లను అడ్డుకోవాల్సిన మున్సిపల్ అధికారులు మొద్దు నిద్రలో ఉండడంవల్ల ఒకరు కడుతున్నారు అంటూ ??... ఇలా ప్రతి ఒక్కరు ఎలాంటి అనుమతులు లేకుండా పెంట్ హౌస్ లు, కమర్షియల్ నిర్మాణాలు . పార్కింగ్ స్థలాలను వదలకుండా నిర్మాణాలు చేపడుతూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నా అధికారు లు చూసి చూడనట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన నూతన బల్దియా కమిషనర్ ఇక్కడి అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## రోడ్డు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**మొదటి పేజి తరువాయి :**నియోజకవర్గం ప్రజలు నన్ను ఆశీర్వదించి ఎమ్మెల్యే గా గెలిపించిననాటి నుండి వారికి మౌలిక సదుపాయాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ మేరకు 70 లక్షల రూపాయల నిధులతో ఇక్కడ రోడ్డు అభివృద్ధి పనులకు నేడు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ శాఖ డీఈ భాను చందర్, ఏఈ భరత్ కుమార్, కాంట్రాక్టర్ రామ్‌చందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి , బస్తీ అధ్యక్ష్యులు విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ నేతలు అజీమ్, శ్రీకాంత్, ఎల్లేశ్వరావు, రాజు, రవి, తరుణ్, కళ్యాణి, ఉష , లక్ష్మి , జూలేఖ తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్ నగర్ కాలనీ వాసుల సమస్యలను పరిష్కరిస్తాం

### కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని టిఎన్ నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృాఎద్ధి పనుల పై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. దీనిపై కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ కాలనీలో తలెత్తిన సమస్యలను స్వయంగా వెళ్లి పరిశీలించి అధికారుల దృాఎష్టికి తీసుకువెళ్లి, ఛైర్మెన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో టిఎన్ నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను విడతల వారిగా త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. డ్రైనేజీ, మంజీర మంచినీటి వసతులను మెరుగుపరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ నగర్ కాలనీ వాసులు చంద్రకళ, నర్సింహులు, రాములు, వెంకటేష్, బాలమణిని, రూప, పాండు, వంశి తదితరులు పాల్గొన్నారు.

# జడ్సీ హేమంత్ భోర్ఖడేకు జగదీశ్వర్ గౌడ్ శుభాకాంక్షలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన హేమంత్ భోర్ఖడేని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ అభివృాఎద్ధికి నిధులు మంజూరు చేయాలని, సీసీ రోడ్లు, నాలా అభివృాఎద్ధి చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ని కలిసి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం డివిజన్ పరిధిలో మంజూరైన అభివృాఎద్ధి పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి డివిజన్ పరిధిలోని కాలనీ, బస్తి అభివృాఎద్ధికి కృాఎషి చేస్తామని, తమ దృాఎష్టికి వచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.

## బెల్లం చాయ్ హోటల్ ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ హయత్నగర్ పరిధిలోని వినాయక నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన బెల్లం చాయ్ హోటల్ ను శుక్రవారం జిహెచ్ఎంసి డివ్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో అందరూ బెల్లం చాయ్ ని ఇష్టపడుతున్నారని, ముఖ్యంగా యువత సాఫ్ట్ వేర్, ప్రభుత్వ ఉద్యోగాల కోసం సమయం వృాఎథా చేయకుండా ఇలాంటి వ్యాపారాలతో స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. ప్రజలకు అందుబాటులో టీ స్టాల్ ఏర్పాటు చేసిన ఓనర్స్ మహేష్ గౌడ్, హరికృాఎష్ణ చారిని కార్పొరేటర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కడారి యాదగిరి యాదవ్, నక్క రాజేష్ గౌడ్, పొలాగని సంపత్ గౌడ్, రమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండకల్ శంకర్ గౌడ్ 56వ జయంతి వేడుకలు



కొండాపూర్,మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి మాజీ ఇన్చార్జి కొండకల్ శంకర్ గౌడ్ 56వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్మారక కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిహెచ్ఎంసి కార్మికులకు పండ్లు పంపిణీ చేసి గౌరవించారు. తెలంగాణ సాధనలో శంకర్ గౌడ్ త్యాగాలను స్మరించుకున్నారు. మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ శంకర్ గౌడ్ తెలంగాణ కోసం చేసిన త్యాగాలు మన తరాల వారికి ప్రేరణ అని అన్నారు. శేరిలింగంపల్లి అభివృాఎద్ధికి ఆయన చేసిన కృాఎషిని మరువలేమని, ఈ రోజు మన కర్తవ్యం ఆయన స్వప్నాలను నిజం చేయడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కే ఎన్ రాములు, కొండగల్ శ్రీనివాస్ గౌడ్, గంగాధర్ గౌడ్, డాక్టర్ రవి కుమార్, స్వామి నాథ్, ప్రభాకర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, సురేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో ఘనంగా కొండకల్ శంకర్ గౌడ్ జయంతి వేడుకలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : తెలంగాణ మలి దశ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ పార్టీ మాజీ శేరిలింగంపల్లి ఇన్చార్జి కొండకల్ శంకర్ గౌడ్ 56వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా శంకర్ గౌడ్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ గౌడ్ సేవలను తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసాడని మరియు తెరాస పార్టీ బలోపేతానికి విశేష కృాఎషి చేశారని,చివరి శ్వాస వరకు తెరాస పార్టీ కోసం కష్టపడ్డ నాయకుడు అని , అయన సేవలను కొనియాడారు ,ఆయన మన మధ్యలో లేకపోయినా అయన ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నం రాజు, అంజమ్మ, దారుగుపల్లి నరేష్, పెద్దగోని రమేష్ గౌడ్, ఆకుల యాదగిరి, బురాన్, బాలమణి, మాధవి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ఒబీసీ మోర్చ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కులగణనకు, జనగణనకు కేంద్ర కేబినెట్ అమోదం తెలప డంతో మల్కాజిగిరి ఓబీసీ మోర్చ కమిటీ అసెంబ్లీ కన్వీనర్ జై శ్రీరాం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటా నికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎం. బాలింగం, మల్కాజిగిరి డివిజన్ కార్పొ రేటర్ శ్రవణ్, బిజెపి సీనియర్ నాయకులు నరసింహగౌడ్, బక్క నాగరాజు, బిజెపి ఓబీసీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.సం తోష్ కుమార్, బిజేపి రాజుయాదవ్, గడప నవీన్, బజరంగ్, అమర్, పంకజ, తిరుమల దేవి,శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నా రు

# తెలంగాణలో మొట్టమొదటి ప్రత్యేకమైన సెర్టా షోరూమ్ ప్రారంభం

- సెర్టా రాబోయే 12 నెలల్లో హైదరాబాద్‌లో ఐదు కొత్త ప్రత్యేక షోరూంలను - రాబోయే రెండు సంవత్సరాల్లో తెలంగాణలో 10, రాబోయే రెండు సంవత్సరాల్లో భారతదేశం అంతటా 100 ప్రారంభించాలని యోచన - సెర్టా ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నితిన్ గుప్తా - వచ్చే ఏడాదిలో సెర్టా ?200 కోట్ల టర్నోవర్ లక్ష్యంగా పనిచేస్తుంది



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచంలోనే అతిపెద్ద, విశ్వసనీయమైన మ్యాట్రెస్ (పరుపుల) తయారీ సంస్థ సెర్టాలి . తెలంగాణ రాష్ట్రంలోని తమ తొలి ఎక్స్‌క్లూజివ్ షోరూమ్‌ను హైదరాబాద్ ఖాజాగూడ లో శుక్రవారం ప్రారంభించింది. ఈ గ్రాండ్ ఓపెనింగ్‌ను సెర్టా ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ నితిన్ గుప్తా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సేల్స్ %ఁ% మార్కెటింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్.కె. మల్హోత్రా, సేల్స్ హెడ్ ఉదయ్ దుబే, స్థానిక భాగస్వామి డెకర్ వరల్డ్ సెలెక్ట్‌కి చెందిన అంకిత్ గోయల్ హాజరయ్యారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి అనేక మంది ప్రముఖ ఆర్కిటెక్ట్స్, ఇంటీరియర్ డిజైనర్లు మరియు ఇండస్ట్రీ నిపుణులు హాజరై నారు. వారాహమూర్తి ష్లెక్సిరబ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే న్యూ ఢిల్లీకి చెందిన సంస్థ, సెర్టా బ్రాండ్‌కు ఇండియాలో లైసెన్స్ పొందిన తయారీదారు. సెర్టా బ్రాండ్‌కి 90 సంవత్సరాల చరిత్ర ఉంది, ఇది లిలి150 కంటే ఎక్కువ దేశాల్లో అందుబాటులో ఉంది. ఇది పోచర్ పెర్ఫెక్ట్ స్పైరల్ స్ప్రింగ్ టెక్నాలజీ, ఎయిర్ సపోర్ట్ ఫోమ్ వంటి ఆధునిక సాంకేతికతలతో పేరుగాంచింది.

తెలంగాణ మార్కెట్‌పై దృష్టి %-% రూ.200 కోట్ల టర్నోవర్ లక్ష్యం

ఈ సందర్భంగా మాట్లాడుతూ నితిన్ గుప్తా తెలిపారు, తదుపరి 12 నెలల్లో హైదరాబాద్‌లో ఐదు ఎక్స్‌క్లూజివ్ స్టోర్లను, అలాగే వచ్చే రెండేళ్లలో తెలంగాణలో మొత్తం 10 స్టోర్లను ప్రారంభించాలనే మా లక్ష్యం ఉంది. దీంతో పాటు టర్నోవర్‌ను ప్రస్తుతం ఉన్న రూ.100 కోట్ల నుంచి రూ.200 కోట్లకు పెంచాలని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ షోరూమ్‌లో అత్యంత ప్రీమియం ఉత్పత్తులైన సెర్టా ఆర్కిటిక్ కూడా ప్రదర్శించబడింది. ఇది భారతదేశంలోనే అత్యంత చల్లదనం కలిగిన పరుపుగా పరిగణించబడుతోంది. ఇది 15 రెట్లు అధిక కూలింగ్ పవర్ కలిగి ఉంది. ఇందులో ప్రత్యేకమైన కూల్‌టెక్స్ సిస్టమ్ ఉంటుంది. దీని ధర రూ. 2.78 లక్షల నుండి రూ. 4 లక్షల వరకు ఉంటుంది (సైజ్‌పై ఆధారపడి ఉంటుంది).

ప్రీమియం ధరల శ్రేణిలో విస్తృత ఎంపిక

సెర్టా మ్యాట్రెస్ (పరుపులు) రూ.30,000 నుండి రూ.4 లక్షల వరకు ధరల శ్రేణిలో అందుబాటులో ఉన్నాయి. సెర్టా 2012లో భారతదేశంలో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన తర్వాత ఇప్పటి వరకు 35 ఎక్స్‌క్లూజివ్ షోరూమ్‌లు 200కి పైగా డీలర్ అవుట్‌లెట్లు ఏర్పాటుచేసింది. దక్షిణ భారతదేశంలో బెంగళూరు, చెన్నై, కోయంబత్తూర్, ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతంగా ఉన్నది.

భారత లగ్జరీ మాంద్యం మార్కెట్ వేగంగా పెరుగుతోంది

భారతదేశంలో ఆర్గనైజ్డ్ లగ్జరీ మాంద్యం మార్కెట్ విలువ రూ.500 కోట్లు కాగా, అన్‌ఆర్గనైజ్డ్ మార్కెట్ రూ.15,000 కోట్లు గా అంచనా వేయబడింది. ఇది సంవత్సరానికి లిలి20%-%25%లిలి వృద్ధిరేటుతో పెరుగుతోంది. హైదరాబాద్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో సెర్టా వంటి ప్రీమియం బ్రాండ్‌లకు విస్తృత అవకాశాలున్నాయి. ఉదయ్ దుబేలిలి మాట్లాడుతూ, ఇండియాలో లగ్జరీ మ్యాట్రెస్ (పరుపుల) విభాగం కొన్ని ప్రధాన బ్రాండ్‌లకే పరిమితమైంది. ఈ విభాగం ఆరోగ్యంపై పెరుగుతున్న అవగాహన, ఆదాయాల పెరుగుదల, రియల్ ఎస్టేట్ మరియు హాస్పిటాలిటీ రంగాల వృద్ధితో వేగంగా విస్తరిస్తోంది" అని చెప్పారు. స్థానిక భాగస్వామి అంకిత్ గోయల్ మాట్లాడుతూ 1960లలో చాలా మంది భారతీయులు నేలపై నిద్రించేవారు. అప్పట్లో కేవలం 2% మాత్రమే మాంద్యాలు ఉపయోగించేవారు. 1980లో ఆధునిక మాంద్యం రంగం ప్రారంభమైంది. ఇప్పుడు హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ బూమ్ కారణంగా గుణాత్మక మాంద్యాల డిమాండ్ పెరుగుతోంది" అని అన్నారు.

# హెల్త్ క్యాంప్..





ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మాతృదినోత్సవం సందర్భంగా రెనోవ హస్పటల్%ఁ%ఇప్పియాన్ పెయిన్ మేనెజ్మెంట్ హస్పటల్ ఉచిత మెగా హెల్త్ క్యాంప్ యస్. యస్. ఓల్డ్‌ఏజ్ హోమ్ నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమానికి వారధి ఫౌండేషన్ చైర్ పర్సన్ హేమలత రెడ్డి యస్. యస్. ఓల్డ్ ఎజ్ హోం సెక్రటరి కవిత విజయసారధి జీవనది ఫౌండేషన్ ఇంటి లక్ష్మీ దుర్గ శ్రీలత రఘుప్రియ పాల్గొన్నారు.



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఆది శంకరాచార్య జయంతి ఉత్సవాలు సువర్ణ భారతీ గో శాల తత్వం చారిటబుల్ ట్రస్ట్ మరియు శ్రీ శంకర భక్త సమాజం సంయుక్తాధ్వర్యం లో విజయవంతంగా జరిగాయి. తత్వం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ నేతృత్వం లో జరిగిన ఈ ఉత్సవాల ఆఖరు రోజు పద్మశ్రీ డాక్టర్ మాడుగుల నాగ ఫణి శర్మ ప్రవచనం ఏర్పాటు చేసారు. ఆయన మాట్లాడుతూ భారత దేశ ప్రతిష్ఠను ప్రధాన నరేంద్ర మోది పెంచినట్టు గా , పాకిస్తాన్ ను ధీటుగా ఎదుర్కున్న రీతిని కవిత్వం రూపం లో ప్రేక్షకుల కు వినిపించారు. దాంతో పెద్ద పెట్టున భారత మాతా కి జై, జై శ్రీ రామ్ అంటూ నినాదాలు చేశారు. అది శంకర భక్త సమాజం అధ్యక్షులు టి రమేష్ గుప్తా, కార్యదర్శి కే సతీష్,లు నాగ ఫణి శర్మ ని సన్మానించారు. పావని, రజిత, నాగేష్, వాణి, శర్వాణి, రవి , శ్రీని వాస్ శాస్త్రి , వేద పండితులు సిద్దార్థ శర్మ,ఇతరులు ఉత్సవాల్లో పర్యవేక్షణ చేశారు.

# సైన్యం కోసం ఎల్లమ్మ ఆలయంలో చండీ హోమం

అమీర్ పేట,మేజర్ న్యూస్:పాకిస్థాన్‌తో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో చండీ హోమంతో పాటు ప్రత్యేక పూజలను జరిపించారు.సైనికులకు శక్తిని ప్రసాదించాలని, దేశానికి విజయాన్ని కలిగించాలని శుక్రవారం జరిపిన హోమంలో వేదపండితులు,అర్చకులు అమ్మవారి ఆరాధనను చేశారు.ఆపరేషన్ సిందూర్ అత్యంత విజయవంతమై దేశానికి ఉగ్ర బాధ తొలగాలని అమ్మవారిని ప్రార్థించారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన హోమం,పూజల్లో దేవస్థానం ధర్మకర్త కె.సాయిబాబా గౌడ్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ బి.కృష్ణవేణి, దేవాలయ సిబ్బంది, భక్తులు తదితరులున్నారు.



# బిఎన్‌రెడ్డినగర్‌లో సింధూర్ సమైక్యతా ర్యాలీ

- భారత సైన్యానికి మద్దతుగా నిలుద్దాం - అవసరమైన సహకారం అందిద్దాం
- అవసరమైతే కదన రంగంలోకి దూకుదాం
- బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ పురం కాలని ఛత్రపతి శివాజీ పార్క్ నుంచి ఎస్.కె.డి నగర్ చౌరస్తా వరకు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ సమైక్యత ర్యాలీ జరిగింది. పెద్ద ఎత్తున కాలనీల వాసులు, జాతీయ వాదులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం జగన్మాత సేవలో మొక్కలూరి నవీన్ శర్మ, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి నాయకులు సామ రంగారెడ్డి, ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, డివిజన్ బిజెపి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పెహల్గామ్‌లో మన భారత పౌరులపై కాల్పులు జరిపి హత్య చేసిన దుర్ఘటనకు ప్రతీకారంగా మన భారత సైన్యం పాకిస్థాన్ పై జరిపిన మిస్సైల్ దాడి ప్రతి భారతీయుడికి గర్వకారణం అన్నారు. మన దేశానికి పక్కలో బల్లెంలా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో స్థావరాలు ఏర్పాటు చేసుకొని ఉగ్రవాద కార్యకలా పాలు నిర్వహిస్తున్న సంస్థలపై మన వాయుసేన విరుచుకుపడి ఆయా స్థావరాలను నేలమట్టం చేస్తున్న సందర్భంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ శ్రీ పురం కాలనీలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం నుంచి ఎస్‌కెడినగర్ చౌరస్తా వరకు నిర్వహించతలపెట్టిన విజయోత్సవ, సమైక్యతా ర్యాలీకి ప్రజలంతా పెద్ద ఎత్తున హాజరుకావడం మన దేశ భక్తిని, జాతీయ వాదాన్ని చాటుతుందన్నారు. యుద్ధం వచ్చినా మన సైనికులకు భారత పౌరులుగా మనం భరోసాగా నిలబడాల్సిన బాధ్యత అందరిపై ఉందని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, కాలనీల వాసులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, జాతీయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సమ్మర్ కోచింగ్ క్యాంప్ లలో క్రీడాకారులను తీర్చిదిద్దాలి

అడిషనల్ కమిషనర్ యాదగిరి రావు





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): సమ్మర్ కోచింగ్ క్యాంప్ ల ద్వారా క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించి క్రీడాకారులను తీర్చిదిద్దాలని అడిషనల్ కమిషనర్ యాదగిరి రావు సంబంధిత కోచ్ లను ఆదేశించారు. శుక్రవారం ఆయన సికింద్రాబాద్ జోన్లోని వివిధ ప్లే గ్రౌండ్లు, స్విమ్మింగ్ ఫూల్స్ ను సంబంధిత జోన్ గేమ్స్ ఇన్స్పెక్టర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జీహెచ్ఎంసీ సమ్మర్ కోచింగ్ క్యాంప్ లకు మంచి స్పందన లభిస్తుందని, గ్రేటర్ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 6 నుండి 16 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు సమ్మర్ కోచింగ్ క్యాంప్ లను నిర్వహి ంచడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం ఆరు జోన్లలో వివిధ క్రీడా విభాగాల్లో నిష్ణాతులైన 77 మంది పార్ట్ టైం కోచ్ లు, 800 మంది గౌరవ వేతన కోచ్ ల ద్వారా సమ్మర్ కోచింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నామని తెలిపారు. 44 విశాలమైన బహుళ క్రీడా సముదాయాలు, 29 స్విమ్మింగ్ ఫూల్స్, 13 ఆట స్థలాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ లలో 44 రకాల ఆటలలో శిక్షణను ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఘనంగా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు జన్మదిన వేడుక



కాప్రా, మేజర్ న్యూస్: కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్, సీనియర్ నాయకుడు కొత్త రామారావు జన్మదిన వేడుక. శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయనను ఎస్.ఏ. రహీమ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రహీమ్ మాట్లాడుతూ.. కాప్రా లోని పరిచయం అక్కరలేని పేరు, 43 సంవత్సరాల తన రాజకీయ జీవితంలో ప్రజా సేవే పరమావధిగా భావించే పని చేసిన నాయకుడన్నారు. కాప్రా మున్సిపాలిటీలో కమలానగర్, హెచ్ బి కాలనీ ల కౌన్సిలర్ గా ఎన్నికైనారని అన్నారు.అనంతరం గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ఒకటవ డివిజన్ (కాప్రా) నుండి కార్పొరేటర్ గెలిచిన ప్రజా నాయకుడే రామారావు అని అన్నారు. అంతే గాకుండా లయన్స్ క్లబ్ ద్వారా సామాన్య ప్రజలకు సేవచేసిన ఆదర్శ వ్యక్తి కొత్త రామారావన్నారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరువుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# హైదరాబాద్‌లో 'బార్బెక్యూ నేషన్' కొత్త అవుట్‌లెట్ ప్రారంభం

## • నగరంలో ఇది 14వ అవుట్లెట్ • దేశ, విదేశాలలో 80పైగా నగరాలలో 190 పైగా రెస్టారెంట్లు • సందడి చేసిన సినీ నటి హిమజా



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారత్లో ప్రముఖ క్యాజువల్ డైనింగ్ రెస్టారెంట్ బార్బిక్యూ నేషన్ కొత్త అవుట్లెట్ను హైదరాబాద్లో సినీ నటి హిమజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏదైనా ఫుడ్ అన్ లిమిటెడ్ అనగానే బార్బిక్యూ నేషన్ గుర్తుకు వస్తుందన్నారు. వెజ్, నాన్ వెజ్ ఏదైనా ఎంతో రుచికరంగా ఉంటాయన్నారు. ఈ అవుట్లెట్ కూడా భోజన ప్రియుల మన్ననలు పొందాలని అభిలషించారు. ఈ సందర్భంగా బార్బెక్యూ నేషన్ హాస్పిటాలిటీ లిమిటెడ్ చీఫ్ డెవలప్మెంట్ ఆఫీసర్ మన్సూర్ మెమన్ మాట్లాడుతూ హైదరాబాద్లో మా 14వ అవుట్లెట్ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మా అవుట్లెట్లు స్నేహితులు, కుటుంబ సభ్యులు ఆనందంగా గడిపే ప్రదేశాలుగా ఉంచాలన్నది మా లక్ష్యమన్నారు. బార్బిక్యూ నేషన్లో 'ఈట్-ఆల్-యు-కాన్' బఫేలో శాకాహార, మాంసాహార ప్రియుల కోసం రుచికరమైన వంటకాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. స్టార్టర్స్ విభాగంలో మాంసాహార ప్రియుల కోసం కలామీ మాంగో చికెన్ టిక్కా, కోస్టల్ ఫిష్ టిక్కా, లెబనీస్ ప్రాన్లు, మిర్చ్ మసాలా తంగ్డీ, మటన్ రాన్ లాంటి ప్రత్యేక రుచులు కలవన్నారు. శాకాహారంలో మలై బ్రోకోలీ, లెబనీస్ మష్రూమ్, దహీ కే షోలే, వెజ్ లాలీపాప్, స్వీట్ చిల్లీ సాస్తో గ్రిల్ చేసిన పైనాపిల్ వంటి వంటకాలు ఉన్నాయన్నారు. మెయిన్ కోర్సులో మాంసాహార విభాగంలో మటన్ దమ్ బిర్యాని, కైరీ ఘోస్ట్, చికెన్ కర్మా నోరూరించనున్నాయన్నారు. శాకాహారంలో పనీర్ టిక్కా మసాలా, కడాయి చోళే, దాల్ మఖని, వెజ్ దమ్ బిర్యాని ఉన్నాయని చెప్పారు. లైవ్ కౌంటర్లలో పానీ పూరి, ఛాట్స్, చిల్లీ పనీర్, గ్రిల్ ఫిష్, మటన్ ఖీమా పావ్ వంటి రుచులు ఎంతగానో ఆకట్టుకుంటాయని తెలిపారు.సందడి చేసిన సినీ నటి హిమజా బార్బిక్యూ నేషన్ నగరంలో ఏర్పాటు చేసిన కొత్త అవుట్లెట్ను ప్రారంభించడానికి సినీ నటి హిమజా వస్తుందని తెలియడంతో ఆమె అభిమానులు బారులుతీరారు. ప్రారంభోత్సవం అనంతరం అభిమానులకు హాయ్ చెప్పారు. కొంతమంది అభిమానులతో సెల్ఫీలు దిగారు.

# అన్ని విగ్రహాలకు లేని అనుమతులు ఒక్క పూలే విగ్రహానికి ఎందుకు అడుగుతున్నారు





జవహర్ నగర్, మేజర్న్యూస్ః ప్రశాంతంగా ఉండే కాప్ర మండలం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ఒక్కసారిగా అలజడి రేగింది. అంబేద్కర్‌నగర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహన్ని గురువారం అర్ధరాత్రి జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించేందుకు నానా హంగామా చేశారు. అనుమతి లేదంటూ అధికారులు సిబ్బందిచేత డ్రిల్ యంత్రాలతో దిమ్మను కూల్చి విగ్రహన్ని తొలగించే ప్రయత్నం చేశారు. అర్ధరాత్రి సమయంలో విగ్రహన్ని తొలగిస్తున్నార నే విషయం తెలుసుకున్న జ్యోతిబా పూలే విగ్రహన్ని ఏర్పాటు చేసిన నిర్వహకులు, దళిత సంఘర్షణ సమితి నేతలు, బీసీ నాయకులు, హనుమాన్ మాలదారులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని అడ్డుకున్నారు. విగ్రహన్ని తొలగించవద్దని టిపిఓ శ్రవంతిని కోరారు. అనుమతి తీసుకునేంత వరకు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించమని వ్రాతపూర్వకంగా రాసిస్తే తొలగించమని తెలపడంతో నిర్వహకులు వ్రాసి ఇచ్చారు. ఆందోళన ..అధికారుల చర్యను నిరసిస్తూ అంబేద్కర్‌నగర్ హైటేన్షన్ రోడ్‌లో ఆందోళనకు దిగారు. దళిత సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డీనేటర్ నల్లా రాధాకృష్ణ, బీసీ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ కనుకుంట్ల విజయ్ కుమార్‌లు శుక్రవారం పూలే విగ్రహన్ని పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..అర్ధరాత్రి సమయంలో విగ్రహన్ని తొలగించడానికి ప్రయత్నించిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహనాయులకు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ మండిపడ్డారు. జవహర్‌నగర్ ప్రాంతంలో ఉన్న అన్ని విగ్రహాలకు లేని అనుమతులు మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహనికి అనుమతి ఉందా అని ఎందుకు అడుగుతున్నారని అధికారులను ప్రశ్నించారు. మహనీయుల విగ్రహలపై అధికారుల తీరు మార్చుకోవాలన్నారు. పూలే విగ్రహ న్ని అర్ధరాత్రి సమయంలో కూల్చివేస్తామని హంగామా చేసిన అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పూలే విగ్రహన్ని తొలగించాలని చూస్తే బీసీ సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పూలే విగ్ర హం నిర్వహకులు కాయిత రాజుయాదవ్ మాట్లాడుతూ.. ఎంతో ప్రశాంతంగా ఉన్న గ్రామంలో అర్ధరాత్రి అలజడి సృష్టించారని ఆవేధన వ్యక్తం చేశారు. తనను రాజకీయంగా ఎదగకుండా కొందరు రాజకీయ నాయకులు కక్ష్యపూరితంగా పిర్యాదు చేయడం సిగ్గుచేటన్నారు. స్వార్ధ రాజకీయాల కోసం మహనీయుల విగ్రహలతో రాజకీయాలు చేయడం బాధకరమన్నారు. జవహర్‌నగర్‌లో ఎన్ని విగ్రహలకు అనుమతులు ఇచ్చారో ప్రజలకు తెలపాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో అన్ని వర్గాల నాయకులు, అంజనేయ స్వామి మాలధారులు తదితరులు పాల్గొన్నారు.

# 2రోజుల నృత్యోత్సవం

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః శ్రీఅన్నమయ్య సంగీత నృత్యోత్సవాన్ని జైజవాన్ జైకిసాన్ జైకళాకార్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు టీటీడి మహతి ఆడిటోరియం తిరుపతిలో ఈ వేడుకలు ఉంటాయని నిర్వాహకులు రమణారావు తెలిపారు. ఈనెల 30, 31న నిర్వహిస్తున్నామన్నారు. 78422 7889 నెంబర్‌కు నృత్యకళాకారులు తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. డివోషనల్ బుక్ ఆఫ్‌రికార్డ్సులో కళాకారులను నమోదు చేస్తామన్నారు.

# శ్రీస్వర విహారం



ముషీరాబాద్, మేజర్‌న్యూస్ ః శ్రీస్వర విహారం కళాసాంస్కృతిక సంస్థ గానకోకిల ఎస్.జానకి జన్మదిన వేడుకలు త్యాగరాయగానసభలో నిర్వహించారు. డా.ఎంకేరాము ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వడ్లకొండ వెంకటేశ్,మాల్యాద్రి బాలచంద్రవుయ్యూరు చల్లాసౌభాగ్యలక్ష్మి,ఓంకార్‌రాజు ,డి.నాగేందర్, వంశీకృష్ణ,ప్రవీణ్,ˇ సహార,నీలిమ,రాధకస్తూరి, రమాదేవి, మధురవాణి, జ్ఞానవల్లి–అతిథులుగాహాజరయ్యారు.డా.బంటి,మంథాకామేశ్,సంపత్‌కుమార్, రమణి,ఆర్.నాగేశ్వరి,రావూరి మాధవి,అమృతవల్లి–పాటలను ఆలపించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామ్ ద్రోణంరాజు ఈ వేడుకను నిర్వహించారు.

# భారత సైన్యానికి మద్దతుగా కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో పూజలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఆపరేషన్ సింధూర్ లో భాగంగా తీవ్రవాదాన్ని అంతం చేయడమే లక్ష్యంగా ధైర్యంగా సాహసో పేతంగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్ధతుగా, వారి క్షేమం విజయం కోరుతూ కమీషనరు ఆదేశాల మేరకు శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో వేద పండితులు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సిబ్బంది అందరు భారత జాతీయ పతాకమునకు వందనమొనర్చి జై హింద్ జై శ్రీ రామ్ జై జవాన్ అంటూ దేశభక్తిని చాటారు.

# సంగీత కచేరి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కళా లలిత కళావేదిక, శ్రీ త్యాగరాయ గానసభ లో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్య సూర్యకాంత పుత్ర డా. వుచ్చా వెంకటరామ శాస్త్రి చే అంబావిలాసం శాస్త్రీయ సంగీత కచేరి జరిగింది.వాద్య సహకారం వయలన్ కొండపల్లి శ్రీనివాస్ , మృాఎదంగం పి. జనార్దన్ పాల్గొన్నారు.

# ఫ్యాసిజంపై రష్యా విజయమే భారత స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తి

## పాకిస్థాన్ తగిన మూల్యం చెల్లించుకుంటుంది : సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఫ్యాసిజంపై రష్యా సాధించిన విజయ స్ఫూర్తి భారత స్వాతంత్ర్య పోరాటంలో విజయానికి బాసటగా నిలిచిందని, ఆ స్ఫూర్తితో అనేక విముక్తి పోరాటాలు విజయవంతమైయ్యాని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపి, భారత సాంస్కృతిక స్నేహ సంఘం (ఇస్కఫ్) అధ్యక్ష వర్గ సభ్యులు సయ్యద్ అజీజ్ పాషా అన్నారు. భారత సాంస్కృతిక స్నేహ సంఘం తెలంగాణ రాష్ట్ర సమితి హైదరాబాద్, హిమాయత్ నగర్, అమృత ఎస్టేట్స్, ఇస్కఫ్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఫ్యాసిజంపై విజయం సాధించిన 80వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సదస్సును నిర్వహించింది. ఈ సదస్సుకు అజీజ్ పాషాతో పాటు ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్, ఇస్కఫ్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు కడారి ప్రభాకర్, ఐప్సో రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవిఎల్, ఇస్కఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.గోపాల్, అరుణ్ కుమార్, ఇన్సాఫ్ రాష్ట్ర అధ్యక్షులు మునీర్ పటేల్, తెలంగాణ సర్వోదయ మండలి అధ్యక్షులు ఆర్.శంకర్ నాయక్ హాజరయ్యారు. సదస్సుకు ఆర్.గోపాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అజీజ్ పాషా మాట్లాడుతూ.. రెండవ ప్రపంచ యుద్ధంలో రష్యా ఫ్యాసిజంపై విజయం సాధించిందన్నారు. సుమారు 4 కోట్ల మంది రష్యా సైనికులు ప్రాణత్యాగం చేశారన్నారు. హిట్లర్, జర్మన్ ను రష్యా ఓడించి, ప్రపంచ విముక్తి పోరాటాలకు భాసటగా నిలిచిందన్నారు. ఇటీవల రష్యాలో జరిగిన 80వ విజయోత్సవ కార్యక్రమానికి తాను వెళ్లినట్లు చెప్పారు. తమ దేశంలో భిన్నమైన మతాలు, అభిప్రాయాలు ఉన్నప్పటికీ రష్యాన్లు ఇంటికోకరు చోప్పున సైన్యంలో చేరి, జర్మన్ పై విజయం సాధించి, తమ దేశాన్ని కాపాడుకున్నారని తెలిపారు. ఫ్యాసిజంపై రష్యా కమ్యూనిజం సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో నయా ఫాసిజం పై పోరాటాలు నిర్మించాలని అయన కోరారు. ఫహల్గామ్ లో అమాయక ప్రజల ప్రాణాలు తీసిన పాకిస్థాన్ తగిన మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు. హిజ్బుల్ ముజాహిద్దీన్, లాష్కరేతోయిబా తదితర ఉగ్రవాద ముష్కరమూకలకు పాకిస్థాన్ శిక్షణ ఇచ్చి భారత్‌లోకి ఎగదొలుతుందని మండిపడ్డారు. పల్గాహంలో అమాయక భారత ప్రజలపై విచాక్షణ రహితంగా టెర్రరిస్టులు దాడులకు పాల్పడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. హిందు, ముస్లీం గొడవలు సృష్టించేందుకు పాకిస్థాన్ టెర్రరిస్టు మూకలు ప్రయత్నించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ పై వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి రెడ్ సెల్యూట్ చేస్తున్నామన్నారు. ప్రపంప దేశాలన్ని భారత్ మద్దతు ఇస్తున్నాయని అజీజ్ పాషా తెలిపారు. అంతకుముందు భారత సైన్యానికి సంఘీభావంగా హిమాయత్ నగర్ నుంచి హైదర్ గూడా వరకు ఇస్కఫ్ సభ్యులు ర్యాలీ నిర్వహించారు. పాకిస్థాన్ ముర్ధాబాద్, హిందుస్థాన్ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇస్కఫ్ సభ్యులు విజయలక్ష్మి, కె.శ్రీనివాస్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన రివాజ్ ఎగ్జిబిషన్ 2025

- 3-రోజుల ప్రదర్శన బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణలో
- నగర నటి సనూర్ సనా, ఆర్గనైజర్ లవ్ గార్గ్, నగర సామాజిక వేత్తలు కలిసి ప్రారంభించిన ఎగ్జిబిషన్



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ప్రతిష్టాత్మకమైన లిరివాజ్ ఎగ్జిబిషన్ 2025 మే 9 నుండి 11 వరకు ఫ్యాషన్, లావణ్య%శీ ఙ% జీవనశైలి యొక్క 3-రోజుల ప్రదర్శన బంజారాహిల్స్ లోని తాజ్ కృష్ణ లో నగర నటి సనూర్ సనా, ఆర్గనైజర్ లవ్ గార్గ్, నగర సామాజిక వేత్తలు కలిసి ప్రారంభించారు. 3 రోజుల రివాజ్ ఎగ్జిబిషన్ గణంగా ప్రారంభమై నటి సనూర్ సనా, ఆర్గనైజర్ లవ్ గార్గ్ సామాజిక వేత్తలు సుధా జైన్, సుశీల బొకాడియ, మధులగ్నాదాస్, సెజల్ మాండవీయ, సుచిత, లీనా, కృతిక శర్మ, సుచి మరియు మోడళ్లు పాల్గొని సందడి చేశారు. నగర సామాజిక వేత్తలు ఫ్యాషన్, లావణ్య%శీ%, ప్రేమకు ప్రసిద్ధి చెందిన హైదరాబాద్, ఒక అద్భుతమైన వేడుకను చూసేందుకు సిద్ధంగా ఉంది. దేశవ్యాప్తంగా 70ం ప్రసిద్ధ డిజైనర్లు మరియు లేబుల్‌లను ఒకచోట చేర్చుతుంది, ఎంపిక చేసిన డిజైనర్ దుస్తులు, ఆభరణాలు, ఉపకరణాలు మరియు గృహాలంకరణ – అన్నీ ఒకే గ్లామరస్ రూఫ్ కింద అందజేస్తున్నాయి. మహిళలు, పురుషులు మరియు పిల్లల కోసం విలాసవంతమైన జాతి దుస్తులు మరియు చిక్ ఇండో-వెస్ట్రన్ బృందాల నుండి, చేతితో తయారు చేసిన బెస్పోక్ ఆభరణాల వరకు క్లచ్‌లు, డిజైనర్ పాదరక్షలు, స్టైలిష్ హెయిర్ యాక్సెసరీలు మరియు ప్రీమియం గృహాలంకరణ – ఎగ్జిబిషన్‌లో ఒక ప్రత్యేక సమ్మేళనం ఉంటుంది అని లిలవ్ గార్గ్ తెలిపారులి. హస్తకళ, సమకాలీన రూపకల్పన. వర్ధమాన ప్రతిభకు, స్థిరపడిన డిజైనర్లకు మద్దతు ఇవ్వడం ద్వారా రివాజ్ చిరస్మరణీయమైన షాపింగ్ అనుభవాలను సృష్టించేందుకు ప్రసిద్ధి చెందింది మరియు స్థానిక కళాకారులు, ఈ హైదరాబాద్ ఎడిషన్ నగరం యొక్క అభిరుచి, సాంస్కృతిక గొప్పతనం మరియు ప్రతిబింబించేలా ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. ఫ్యాషన్-ఫార్వర్డ్ స్పిరిట్. మీరు ఫ్యాషన్ ప్రేమికులైనా, స్టైల్ ఇన్ఫ్లుయెన్సర్ అయినా, కాబోయే వధువు అయినా లేదా ప్రత్యేకమైన వాటి కోసం వెతుకుతున్న వారైనా %-% రివాజ్ ఎగ్జిబిషన్ అనేది తాజా ట్రెండ్‌లను అన్వేషించడానికి, డిజైనర్‌లతో కనెక్ట్ అవ్వడానికి మరియు మీ వార్డ్‌రోబ్‌ని ఎలివేట్ చేయడానికి మీ గమ్యస్థానం.

# ఇళ్లు కేటాయించాలి...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తి వాసులకు వెంటనే ఇళ్లు కేటాయించాలని కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందచేసిన బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్ గాంధీనగర్ డివిజన్ లోని శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తి వాసుల ఇళ్లను రెవెన్యూ అధికారులు కూల్చి ఏడాదిన్నర కావొస్తున్న ఇంత వరకు బాధితులకు ఇళ్లను కేటాయించలేదని వెంటనే నిరాశ్రయులైన 19 మంది నిరుపేద దళిత కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించాలని కోరుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్ బస్తి వాసులతో కలిసి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనిరుధ్ దురిశెట్టి కలిసి వినతి పత్రాన్ని అందచేశారు. ఇళ్ల కేటాయింపు సమస్య పై కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి రాష్ట్ర రవాణా శాఖ,బి సి సంక్షేమ మరియు హైదరాబాద్ డిస్ట్రిక్ట్ మినిస్టర్ ఇంచార్జ్ పొన్నం ప్రభాకర్ ని కలిసామని, వారి నుండి కూడ కలెక్టర్ ఇళ్ల కేటాయింపు కై సూచనలు అందాయని, అందుకు సానుకూలంగా స్పందించిన హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కలెక్టర్ త్వరలోనే శ్రీ స్వామి వివేకానంద నగర్ బస్తి పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయిస్తామని హామీ ఇచ్చారని వినయ్ కుమార్ తెలిపారు. వారితో పాటు బస్తి వాసులు.కృష్ణ, జ్ఞానేశ్వర్,ఆనంద్ రావు వున్నారు.



ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ దత్తాత్రేయ కాలనీ లోని శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవస్థాన 7వ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌లో భారత్ విజయం సాధించడం ఖాయం : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆపరేషన్ సింధూరులో భారత్ విజయం సాధించడం ఖాయం అని.. కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. దేశ రక్షణ కోసం పోరాడుతున్న సైనికులకు మద్దతు ఇవ్వాలని, దేశానికి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదంపై భారత్ జరుపుతున్న ధర్మ యుద్ధంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తి అవ్వాలని భారతదేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరం ఇప్పుడు ఒక సైనికుల్లా పని చేయాలని ఏకతాటిపై నిలుచుని దేశానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు, ఆలయ చైర్మన్ తులసీరావు తదితరులు పాల్గొన్నారు.

### అనీష్ గంగపుత్రపుకు మిఠాయి తినిపించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : యూత్ కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనీష్ గంగపుత్ర తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం మిస్టర్ క్వార్టర్స్ లో మంత్రిని కలిసిన అనిష్ కు మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ ప్రధానమైనది అన్నారు. తామంతా ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ లలో పనిచేసి ప్రస్తుతం పార్టీ తరపున మంత్రులం అయ్యామన్నారు. పార్టీలో అనీష్ చాలా చురుకైన వ్యక్తిగా గుర్తింపు ఉందన్నారు. కష్టపడితే మంచి ఉజ్వల భవిష్యత్తు తనకు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా అనీష్ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే దానం నాగేందర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ లను కలిసి పుట్టినరోజు ఆశీర్వచనాలు పొందారు.

# పుల్లెల గోపీచంద్ అకాడమీలో క్రీడా పోటీలు




హైదరాబాద్, మేజర్ న్యూస్: క్షణం తీరిక లేకుండా నిత్యం బిజీ జీవితం గడుపుతున్న కార్పొరేట్ ఉద్యోగులకు.... మానసిక వికాసం తో పాటు శరీరక వ్యాయామం అందిచే క్రీడా పోటీలు పుల్లల గోపీచంద్ అకాడమీ వారు నిర్వహించారు. గచ్చిబౌలిలోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో ఏర్పాటుచేసిన ఈ పోటీలను ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లల గోపీచంద్, టీవీ9 సీఈఓ %ఙ% మేనేజింగ్ డైరెక్టర్ బరుణ్ దాస్, టీవీ9 నెట్వర్క్ సౌత్ హెడ్ విక్రమ్ తదితరులు ప్రారంభించారు. పోటీలలో ప్రముఖ కార్పొరేట్ సంస్థలైన రెడ్డిస్ ల్యాబ్, ఇన్ఫోసిస్, మైక్రోసాఫ్ట్, విప్రో, డెల్, ఐకియా వంటి చెందిన ఉద్యోగులు పాల్గొంటున్నారు. మూడు రోజులపాటు ఈ పోటీలు కొనసాగున్నాయి. కార్పొరేట్ ఉద్యోగులకు పని వత్తిడి ఎక్కువగా ఉంటుందని ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల వారిలో పని ఒత్తిడి తగ్గుతుందని మా అకాడమీ నుంచి ఎంతో మంది జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు, క్రీడాకారిణిలు కూడా అందించడం మాకు గర్వకారణం అని ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ అన్నారు. పలు ప్రముఖ కార్పొరేట్ సంస్థలు తమ అకాడమీలో భాగస్వామ్యం తో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎంత ఉద్యోగ ఒత్తిడి ఉన్నప్పటికీ శరీరిక వ్యాయామం చాలా అవసరమని పేర్కొన్నారు. శరీరిక వ్యాయామ లేకపోవడం వల్లే చాలామంది కార్పొరేట్ సంస్థలు ఉద్యోగులు రోగాల బారిన పడుతున్నా రని.... వారిని రోగాలకు దూరం చేయాలంటే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం చాలా ఉందని తెలిపారు. కార్పొరేట్ సంస్థలతో పుల్లెల గోపీచంద్ అకాడమీ సంయుక్తంగా ఇలాంటి పోటీలు నిర్వహించడం.... ఇలాంటి కార్యక్రమంలో మేము మీడియా పార్టనర్ గా ఉండడం చాలా ఆనందంగా ఉందని టీవీ9 సీఈవో బరుణ్ దాస్ అన్నారు.

# నగర ప్రజల అన్ని సమస్యల పరిష్కారానికి మై జిహెచ్ఎంసి యాప్

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్




హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : నగర ప్రజల అవసరాలను తీర్చేందుకు మై జిహెచ్ఎంసి యాప్ సమస్యల పరిష్కారం తో పాటు అవసరమైన సేవలు పొందేందుకు మై జిహెచ్ఎంసి ఉపయోగించుకోవచ్చు. ఈ యాప్ ద్వారా శానిటేషన్, ఇంజనీరింగ్, హెల్త్, స్ట్రీట్ లైట్, రోడ్స్, డ్రెయిన్ క్లీనింగ్, రోడ్ స్వీపింగ్ సమస్యల పై ఫోటో గ్రాఫ్ తో పాటుగా జియో లొకేషన్ ద్వారా ఫిర్యాదు చేస్తే డైరెక్ట్ గా పరిష్కారం కోసం సంబంధిత అధికారికి చేరుకుంటుంది. తమ సమస్య పరిష్కారం అయ్యిందో లేదో తెలుసుకోవడానికి చెక్ చేసుకునే వెసులుబాటు తో పాటుగా ఫీడ్ బ్యాక్ సబ్మిట్ చేసుకోవచ్చు.గ్రేటర్ ప్రజలు సర్వీసెస్ కూడా పొందవచ్చు. ట్రేడ్ లైసెన్స్, ప్రాపర్టీ టాక్స్, భవన నిర్మాణ వ్యర్థాలు తొలగింపు కోసం వెహికిల్ బుకింగ్ సింగిల్ క్లిక్ ద్వారా చేసుకోవచ్చు. క్రెడిట్, డెబిట్ కార్డు, యుపిఐ ద్వారా పేమెంట్ చేసుకునే అవకాశం ఈ యాప్ ద్వారా చేసుకోవచ్చు. వీటితో పాటుగా జిహెచ్ఎంసి కార్యాలయాల లొకేషన్, వెదర్ అలెర్ట్, ఇంకా చాలా అవసరమైన సేవలు పొందవచ్చు. గ్రేటర్ ప్రజల సౌకర్యం కోసం ఈ యాప్ మరింత ఈజీగా ఉపయోగం చేసుకొనే విధంగా ఉన్నందున ప్రజలు వినియోగించుకొని సేవలతో పాటు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కారం పొందవచ్చునని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ కోరారు.మై జిహెచ్ఎంసి యాప్ ను ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఈ రోజు మీ మొబైల్ లోని ప్లే స్టోర్ ద్వారా డౌన్ లోడ్ చేసుకొని సమస్యలు, సేవలు పొందవచ్చునని కమిషనర్ పేర్కొన్నారు. ఉపయోగించుకునే విధానం ఫోటో క్లిక్ ద్వారా మీ



సమస్యను పంపవచ్చును. మీ సమస్య పరిష్కారం స్టేటస్ ను ట్రాక్ చేసుకొని ఏదైనా, ఎక్కడైనా స్టేటస్ ను చెక్ చూసుకోవచ్చు. సమస్య పరిష్కారం అయిన వెంటనే ఫీడ్ బ్యాక్ ఇవ్వవచ్చును. లొకేట్ వార్డు ఆఫీస్ ఆప్షన్ లోకి వెళ్తే జిహెచ్ఎంసి ఆఫీస్ ల లొకేషన్ తెలుసుకోవచ్చు. ట్రేడ్ లైసెన్స్, పెట్ డాగ్ లైసెన్స్ కోసం అప్లై చేసుకునే ప్యూ క్లిక్ తో వెసులుబాటు ఉంటుంది.సిటీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు.

# చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



సనత్ నగర్,మేజర్ న్యూస్: ఇటీవల ఓ 62 సంవత్సరాల వయసున్న వ్యక్తి సనత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని గూడ్స్ షెడ్ వద్ద పడి ఉన్నాడు.సమాచారం అందుకున్న సనత్ నగర్ పోలీసులు సదరు వ్యక్తిని మే 5న 108 ఆంబులెన్స్ సహకారంతో గాంధీ హాస్పిటల్లో చికిత్స కోసం చేర్పించారు.సదరు వ్యక్తి మే 8న మరణించినట్లు గాంధీ హాస్పిటల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఆ వ్యక్తి గురించిన వివరాలు తెలిసిన వారు సనత్ నగర్ పోలీసు స్టేషనులో నేరుగా కానీ, 9490617132, 8712567882, 8331013246 ఫోన్ నెంబర్లలో కానీ సమాచారం ఇవ్వాలని సనత్ నగర్ పోలీసులు ప్రజలను కోరారు.

# శ్రీ మహారాణా ప్రతాప్ జయంతి సందర్భంగా నివాళి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీనగర్ కాలనీ బీజేపీ కార్యాలయంలో శ్రీ మహారాణా ప్రతాప్ జన్మదినం సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:లంకల దీపక్ రెడ్డి, ప్రేమ్కుమార్, కుంబాల గంగరాజ్, శ్రీనివాస్ రెడ్డి, సుప్రియ, శాంతి కుమార్, గారపాటి అనంతలక్ష్మి, లక్ష్మణ్, రూప, స్వప్న, ఉదయ్, గాంధీ, సాయి, పవన్, శివ కుమార్, జబ్బార్ తదితరులు పాల్గొని మహారాణా ప్రతాప్ సేవలను స్మరించుకున్నారు.

# ఈసీఐఎల్ చౌరస్తాలో లైఫ్ లైన్ తులసి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం

## తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలోనే మెరుగైన చికిత్స అందిస్తాం





కాప్రా, మేజర్ న్యూస్: పేద మధ్య తరగతి ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులో తీసుకుని వచ్చామని సద్వినియోగం చేసుకోవాలని తులసి ఆసుపత్రి చైర్మన్ జయరాంరెడ్డి,ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, లైఫ్ లైన్ హాస్పిటల్ చైర్మన్ రాజ్ కుమార్ లు అన్నారు. శుక్రవారం ఈసీఐఎల్ చౌరస్తాలో లైఫ్ లైన్ తులసి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 300 బెడ్ లతో, 50 అత్యవసర బెడ్ లతో అందరికీ అన్ని రకాల వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఈసీఐఎల్ లో అత్యాధునిక హంగులతో లైఫ్ లైన్ తులసి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పేద మధ్య తరగతి ప్రజలను దృ్యష్టిలో ఉంచుకుని,ఎలాంటి రోగాలనైనా అత్యంత తక్కువ ఖర్చుతో,తక్కువ సమయంలోనే మెరుగైన చికిత్స అందించి రోగాలను నయం చేసి వారిని ఇంటికి క్షేమంగా పంపిస్తా మని భరోసా ఇచ్చారు.ఈ ప్రారంభోత్సవంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు

## ఇన్ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా ఆధ్వర్యంలో

# 17వ హైదరాబాద్ జ్యువెలరీ పెర్ల్ అండ్ జెమ్ ఫెయిర్ ప్రారంభం




అమీర్ పేట,మేజర్ న్యూస్:ఇన్ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా నిర్వహించిన 17వ హైదరాబాద్ జ్యువెలరీ పెర్ల్ అండ్ జెమ్ ఫెయిర్ 2025 నగరంలో ప్రారంభమైంది.దక్షిణ భారతదేశంలో అత్యంత ముఖ్యమైన బి2బి ఆభరణాల వాణిజ్య వేదికగా ఈ కార్యక్రమం నిలిచింది. దేశ విదేశాల నుంచి వేలాది మంది ఆభరణాల వ్యాపారులు,డిజైనర్లు, తయారీదారులు మరియు రిటైలర్లు ఒకే వేదికలో పాలు పంచుకున్నారు.ఈ సందర్భంగా ఇన్ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ మాట్లాడుతూ ఏచ్ జె ఎఫ్ 2025 ఒక ప్రత్యేకమైన ప్రదర్శన. ఇక్కడికి చాలా మంది వ్యాపారులు వస్తున్నారని,రకరకాల ఆభరణాలు ప్రదర్శిస్తున్నారు.ఇది ప్రపంచ ఆభరణాల రంగంలో భారతదేశం యొక్క ప్రాముఖ్యతను చాటుతోంది.మనదేశమ్ ఆభరణాల వ్యాపారం 2030 నాటికి 168 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నామన్నారు.ఏచ్ జె ఎఫ్ 2025 ఈ పరిశ్రమ యొక్క మార్పులకు అనుగుణంగా ఉండటం, కొత్త ఆలోచనలు చేయడం మరియు కలిసి పనిచేయడానికి ఉన్న ఉత్సాహానికి నిదర్శనమన్నారు. ఈ ప్రదర్శన వ్యాపారం, డిజైన్,సంప్రదాయం మరియు టెక్నాలజీ కలయికగా ఒక మంచి అనుభవాన్ని అందిస్తుంది.మారుతున్న అవసరాలకు తగ్గట్టుగా వ్యాపారులకు ఒక వేదికను ఏర్పాటు చేసినందుకు మేము గర్విస్తున్నాం అని పేర్కొన్నారు.ఈ మూడు రోజుల పండుగ కేవలం మంచి వ్యాపార సంబంధాలు ఏర్పరచుకోవడానికి, అమ్మకాలు, కొనుగోళ్లు జరుపుకోవడానికి మాత్రమే కాదు. భారతదేశ ఆభరణాల యొక్క కళా నైపుణ్యాన్ని మరియు భవిష్యత్తులో రాబోయే కొత్త డిజైన్లను కూడా చూపిస్తుంది.ఈసారి జరిగిన 17వ ఆభరణాల పండుగలో పలు రాష్ట్రాల చెందిన చాలా మంది ప్రముఖులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి అంతిమ యాత్ర, పలువురు ఘన నివాళులు





కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి అంత్యక్రియలు శుక్రవారం జరిగాయి.పలువురు ఆయనను కడసారి దర్శించుకుని కన్నీటి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ అలీ,జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, భిక్షపతి యాదవ్,మాజీ ఎమ్మెల్సీ యెగ్గ మల్లేష్ తదితరులు బండారి రాజిరెడ్డి పార్థివ దేహాన్ని కడసారి దర్శించుకుని పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కాప్రా మున్సిపల్ మాజీ చైర్మన్, ఉప్పల్ నియోజకవర్గ తొలి శాసన సభ్యులు, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు బండారు రాజిరెడ్డి నిగర్వి, విలువలకు ప్రాధాన్యత ఇచ్చే రాజకీయ నాయకుడు అని కొనియాడారు.



# టీయూడబ్ల్యూజే ప్రతినిధుల బృందానికి మంత్రి పొంగులేటి హామీ

## - జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది - త్వరలో అక్రెడిటేషన్లు,ప్రొఫెషనల్ కమిటీల ఏర్పాటు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒక్కొక్కటిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే. విరాహత్ అలీ, కే. రాంనారాయణల ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధి సభ్యులు మంత్రి శ్రీనివాస్ రెడ్డితో సమావేశమయ్యారు. సచివాలయంలోని ఆయన ఛాంబర్ లో జరిగిన ఈ సమావేశంలో జర్నలిస్టుల వివిధ సమస్యలపై చర్చించారు. ఎన్నికల సమయంలో, కాంగ్రెస్ మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమాన్ని పొందుపర్చడంతో జర్నలిస్టులు ఎంతో హర్షించారని, అయితే ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నా ఇంకా ఏ ఒక్క సమస్యకు పరిష్కారం దక్కకపోవడంతో జర్నలిస్టుల్లో నిరాశ చోటుచేసుకుందని విరాహత్, రాంనారాయణలు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రెడిటేషన్ల నియమావళి రూపకల్పనా కోసం ప్రభుత్వం కమిటీ వేసిందని, ఆ కమిటీ నివేదిక సమర్పించి నెల రోజులు గడుస్తున్నా ఇంకా జీవో జారీ కాలేదన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రెడిటేషన్లను ఏడాదిన్నర కాలంగా జర్నలిస్టులు రెన్యూవల్ చేసుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే కొత్త అక్రెడిటేషన్లు జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు వ్యతిరేకంగా ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కేవలం అర్బన్ ప్రాంతాల్లో సొసైటీల వరకే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కాదని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వర్తించేందుకు గాను వారికి రక్షణ కల్పించేందుకు, సామాజిక సేవలో నిమగ్నమైన జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవో లు జారీ చేసి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, గత పదేళ్లుగా వాటిని నిర్వీర్యం చేసారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ, వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ, వేజ్ బోర్డు సిఫారసులను పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. చిన్న, మధ్యతరగతి పత్రికల బిల్లులు పెండింగులో ఉండడం, అప్ గ్రేడేషన్ ప్రక్రియ జరగక పోవడంతో వాటి నిర్వాహకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం మునగనూరు గ్రామ శివారులో ఎల్.బి.నగర్ జర్నలిస్టులకు ఏడాదిన్నర క్రితం ఇంటి స్థలాలు కేటాయించగా వారు ఇండ్లను సైతం నిర్మించుకున్నారని, అయితే ఆ స్థలాలను ఖాళీ చేయాలని గత కొన్ని రోజుల నుండి రెవెన్యూ అధికారులు లబ్దిదారులను మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారని, వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు మంత్రిని కోరారు. ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి, త్వరలోనే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు కే. శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, రాష్ట్ర నాయకులు మాతంగి దాస్, హెచ్.యూ.జే అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు.

# బెనిన్ గైనకాలజీ విభాగంలో 1000కి పైగా రోబోటిక్ శస్త్ర చికిత్సలు

## - అపోలో ఆస్పత్రి వైద్యురాలి ఘనత - దేశంలో తొలి మహిళా సర్జన్‌గా గుర్తింపు




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : బెనిన్ గైనకాలజీ వైద్య విభాగంలో చారిత్రాత్మక మైలురాయిని చేరుకున్నట్లు జూబ్లీహిల్స్ లోని అపోలో ఆస్పత్రి సగర్వంగా ప్రకటించింది. ఆస్పత్రికి చెందిన గైనకాలజీ, రోబోటిక్ సర్జరీ వైద్యురాలు, సీనియర్ కన్సల్టెంట్ డా. రూమా సిన్హా నేతృత్వంలో నిరంతరాయంగా, అపాయం లేని రీతిలో,రోగి ఆరోగ్య పరిస్థితిలకు తగినట్లుగా 1000 కంటే ఎక్కువగా రోబోటిక్ సర్జరీలను విజయవంతంగా నిర్వహించారు. దీంతో ఈ విభాగంలో డాక్టర్ రుమా సిన్హా దేశంలోనే అత్యధిక సర్జరీలు చేసిన వైద్యురాలుగా నిలిచారు.

సంక్లిష్ట ఫై బ్రాయిడ్లు,అధునాతన ఎండోమెట్రియో సిస్ చికిత్సలో నిపుణురాలైన డాక్టర్ రుమాసిన్హా రోబోటిక్ సహాయక గైనకాలజీ విభాగంలో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారు. డా. రూమా సాధించిన విజయం..వ్యక్తిగత శస్త్రచికిత్స ఘనత మాత్రమే కాకుండా మనదేశం లోని మహిళలకు కనిష్టంగా ఇన్వేసివ్, సంతానోత్పత్తిని కాపాడే సంరక్షణలో పరివర్తనాత్మకమైన ముందడుగును సూచిస్తుంది..ఈ సందర్భంగా అపోలో ఆస్పత్రుల గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డా. సంగీత రెడ్డి మాట్లాడుతూ, భారత దేశంలో రోబోటిక్ సర్జరీ విభాగంలో అపోలో ఆస్పత్రి స్థానాన్ని అగ్రస్థానంలో నిలపడంలో ఈ విజయం విశదీకరిస్తుందన్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణ,వారి జీవన ప్రమాణాలను ఎలా మెరుగుపరచగలమో డా. రుమా ప్రయాణం వివరిస్తుందని ప్రశంసించారు.తెలంగాణ ప్రాంత అపోలో ఆస్పత్రుల సీఈవో తేజస్వి రావు మాట్లాడుతూ,నూతన సాంకేతికతలను స్వీకరించడం, తగిన స్థాయిలో అమలు పరచడం ద్వారా అపోలో జూబ్లీహిల్స్ ఆస్పత్రి తన స్థాయిని పెంచుకుందన్నారు. డా. రుమా సాధించింది.. నైపుణ్యం యొక్క విజయం మాత్రమే కాదని, ఈ అంశంపై సునిశితతమైన దృష్టి సారించడం అని అన్నారు. మనదేశంలో రోబోటిక్ గైనకాలజీని ప్రధాన స్రవంతి లోకి తీసుకువచ్చేందుకు ఆమె ఎంతగానో కృషి చేసిందని ప్రశంసించారు.




# హైదరాబాద్‌లో బార్బిక్యూ నేషన్ కొత్త అవుట్‌లెట్ ప్రారంభం




ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : నగరంలోని ఫుడ్ ప్రియులకు మరో ఆకర్షణగా, బార్బిక్యూ నేషన్ తన 14వ అవుట్‌లెట్‌ను ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి సినీ నటి హిమజా ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఫుడ్ అన్‌లిమిటెడ్ అంటే గుర్తొచ్చేది బార్బిక్యూ నేషన్. ప్రతి ఐటమ్ రుచికరంగా ఉంటుంది. ఈ కొత్త అవుట్‌లెట్ కూడా భోజన ప్రియులను ఆకట్టుకుంటుందని నమ్ముతున్నాను" అని తెలిపారు.బార్బిక్యూ నేషన్ హాస్పిటాలిటీ లిమిటెడ్ చీఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మన్సూర్ మెమన్ మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో 14వ అవుట్‌లెట్‌ను ప్రారంభించడం మా ఆనందకరమైన సందర్భం. మా ప్రతి అవుట్‌లెట్‌ను స్నేహితులు, కుటుంబసభ్యులు కలిసి ఆనందంగా గడిపే ప్రదేశంగా తీర్చిదిద్దుతున్నాం" అని చెప్పారు. ఈ 'ఈట్-ఆల్-యు-కాన్' బఫేలో వెజ్, నాన్‌వెజ్ వంటకాలు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయి. మాంసాహార ప్రియుల కోసం కలామీ మాంగో చికెన్ టిక్కా, లెబనీస్ ప్రాన్‌లు, మిర్చ్ మసాలా తంగ్డీ, మటన్ రాన్ వంటివి అందుబాటులో ఉంటాయి. శాకాహార ప్రియుల కోసం మలై బ్రోకోలీ, లెబనీస్ మష్రూమ్, వెజ్ లాలీపాప్, గ్రిల్ పైనాపిల్ వంటివి ఉన్నాయి. మెయిన్ కోర్సులో మటన్ దమ్ బిర్యానీ, కైరీ ఘోస్ట్, పనీర్ టిక్కా మసాలా, దాల్ మఖనీ వంటి ఐటమ్స్ ఆకట్టుకుంటాయి. లైవ్ కౌంటర్‌లలో పానీ పూరి, చిల్లీ పనీర్, మటన్ ఖీమా పావ్ వంటి వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. డెజర్ట్స్ విభాగంలో చాకొలేట్ బ్రౌనీ, మామిడి పేస్ట్రీ, అంగూరి గులాబ్ జామూన్, కేసరి ఫిర్నీ, కుల్ఫీలు ఆకట్టుకుంటాయి. హిమజా అభిమానులతో సెల్ఫీలు రెస్టారెంట్ ప్రారంభోత్సవం సందర్భంగా హిమజాను చూసేందుకు అభిమానులు భారీ సంఖ్యలో వచ్చారు. కార్యక్రమం అనంతరం హిమజా అభిమానులకు అభివాదం చేస్తూ, కొందరితో సెల్ఫీలు దిగారు.

### భారత ప్రభుత్వం చేస్తున్న ఈ దాడికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పాకిస్తాన్ పై భారత్ జరుపుతున్న ధర్మ యుద్ధంలో గెలవాలని ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తి అవ్వాలని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్ 6 వ ఫేస్ లోని శివాలయం మూడో వార్షికోత్సవం సందర్భంగా పాకిస్తాన్ పై భారత్ జరుగుతున్న ధర్మ యుద్ధంలో గెలవాలని.. స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజలంతా ఏకతాటిపై ఉండి సైనికులకు అండగా నిలుద్దామని ప్రతి ఒక్కరం ఒక సైనికుడిగా పోరాడే సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నాగలింగేశ్వర స్వామిని వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న జిల్లా గణేష్ నేత



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో దత్తాత్రేయ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు స్వామివారిని దర్శించుకొని తదనంతరం అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. దత్తాత్రేయ కాలనీలో కొలువైన నాగలింగేశ్వర స్వామి ఏడవ వార్షికోత్సవ సందర్భంగా గణపతి హెూమం నవగ్రహాల పూజ ధ్వజస్తంభ పూజ నాగలింగేశ్వర స్వామి 54 కలశపూజలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా మంచి శుభప్రదాయం అని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరై స్వామివారి దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించడం తో పాటు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు : కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సమత నగర్ కాలనీ మూడవ లైన్ వద్ద మంజీర వాటర్ నీరు డ్రైనేజ్ తో కలిసి అపరిశుభ్రంగా నీరు [illegible] అవుతుండటం వల్ల త్రాగు నీరు సమస్య వస్తున్నందున హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి సిబ్బందితో కలసి పరిశీలించి, లీకేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని కార్పొరేటర్ శ్రీ నార్నె శ్రీనివాస రావు అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, సంతులిత, సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పేర్కొన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. అదేవిధంగా డివిజన్ లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి డ్రైనేజ్ సూపర్వైజర్ నరేంద్ర, వాటర్ లైన్ మెన్ శ్రీకాంత్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీ అభివృాఎద్ధికి ప్రతి ఒక్కరు కృాఎషి చేయాలని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృాఎషి చేస్తానని, కాలనీ అభివృాఎద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యంతో అన్ని రంగాల్లో అభివృాఎద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్ రావు, కార్యవర్గ సభ్యులు మహేశ్వర్ రెడ్డి, కోటి రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, అంజయ్య, సూర్యనారాయణ, బసవేశ్వరావు, జీవన్, సీతాకుమారి, మంజుల, జగదీశ్వర్ రావు, లక్ష్మారెడ్డి, మోహన్ రెడ్డి, శైలేష్ రెడ్డి, శ్రీధరాచారి, వెంకట్రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పొదుపుతో భవిష్యత్ మలుపు : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : మహిళా ఆర్థికాభివృాఎద్ధితోనే దేశాభివృాఎద్ధి సాధ్యం అని, పొదువు భవిష్యత్ కు మలువు అని, రుణాలను పొందిన మహిళా సంఘాల ఎప్పటికప్పుడు చెల్లిస్తూ తిరిగి రుణాలు పొందుతూ ఆర్థికంగా అభివృాఎద్ధి చెందాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మహిళా పొదువు సంఘాల సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గండిమైసమ్మ పొదువు సంఘానికి 20 లక్షలు, సరోజిని మహిళా పొదువు సంఘానికి 18 లక్షలు, తిరుపతి పొదువు సంఘానికి 17 లక్షల రూపాయల చొప్పున మంజూరైన రుణ పత్రాలను ఎమ్మెల్యే పొదువు సంఘం సభ్యులకు అందజేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మహిళా సాధికారతతోనే దేశాభివృాఎద్ధి సాధ్యమని, మహిళా పొదువు సంఘాల సభ్యులు అందరూ ఐకమత్యంతో ఉండి కుటీర పరిశ్రమలను ఏర్పాటుచేసి ఆర్థికాభివృాఎద్ధి సాధించాలన్నారు. తద్వారా వారి కుటుంబాలే కాక, రాష్ట్రం, దేశం ఆర్థికాభివృాఎద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, పొదువు సంఘాల సభ్యులు ఎం.పద్మ, అపర్ణ, దుర్గా దేవి, అంజలి, అన్నపూర్ణ, ఆండాలు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : డివిజన్ అభివృాఎద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్ఎన్ డిపి అండర్ హెచ్ సిటీ లో భాగంగా రూ. 28 కోట్ల 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంవు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు. బాక్స్ డ్రైన్ పనులు నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం జరగకుండా స్థానిక వాసులు ఇబ్బంది కలగకుండా రాబోయే వర్షాకాలంలోవు పరిసర ప్రాంతవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృాఎషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకట్ రమణ, డిప్యూటీ సిటీ ప్లానర్ తులసి రామ్,



ఎస్ఎన్ డిపి జిహెచ్ఎంసీ డిఈ ధీరజ్, ఎఈ యుగేందర్, టీపీఎస్ జీషన్ కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సుభాష్, సాయి, రమేష్, శశి, హరీష్ స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# దేవతా స్వరూప వృక్షాలకు కళ్యాణ మహోత్సవం

## విగ్రహాల ప్రతిష్ట .. అన్నదానం కార్యక్రమం



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. మానవ జీవితాలకు ప్రకృతి పరంగా వెలుస్తున్న వృక్షాల కారణంగా ఎన్నో భాగ్యాలు కలిగే అవకాశాలను అందరూ గుర్తుచేసుకోవాలని స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ప్రజలకు సూచించారు. ఎస్పీఆర్‌హిల్స్ ఇందిరానగర్ ఫేజ్ -2 బస్తీలో గల శ్రీ కనకదుర్గా దేవాలయం ప్రాంగణంలోని జ్ఞాన మందిరంలో ఆలయ కమిటీ వారు నిర్వహించతలపెట్టిన గణపతి, సాయిబాబ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో సీఎన్.రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అశ్వద లక్ష్మీనారయణ స్వరూపమైన రావి వేప వృక్షాలకు అలాగే శివపార్వతుల స్వరూపమైన వట వృక్షంకు అంగరంగ వైభవంగా జరిగిన కళ్యాణమహోత్సములో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తరించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త వేముల యాదయ్య మాట్లాడుతూ దేవతామూర్తిల స్వరూపమంలో ప్రకృతి మనకు ప్రసాదించిన ఈ వృక్షాలను పూజించిన వారికి ఆర్థికంగా, మానసికంగా మేలు చేకూరడంతో పాటు సంతాన సమస్యల పరిష్కారానికి ఈ పూజలు ఎంతో దోహతపడతాయిని తెలిపారు. అంతకుముందు బస్తీలో గల అంగన్‌వాడి కేంద్రం దగ్గరలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాటర్ బోర్‌ను సీఎన్.రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంతి ఎల్.ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు వేముల వెంకటేష్ , చన్నయ్య, మదు, కాశి విష్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## యుజీడీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

### కార్పొరేటర్ సునీత రాము యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, అలాగే మంచినీటి సరఫరా మెరుగుకు తగిన చర్యలు తీసుకో వాలని కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆమె, ఖైరతాబాద్ లోని జలమండలి జీఎం అశోక్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించా రు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ...గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణా నికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయ కుడు మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి ఆరాధనకు విశేష ప్రాధాన్యం

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : అయ్యప్ప ఆరాధనలో శరణు ఘోష యొక్క ప్రాముఖ్యత హిందూ సంప్రదాయాల్లో అయ్యప్ప స్వామి ఆరాధనకు విశేష ప్రాధాన్యం ఉందని, ఆయన్ని స్మరించుకునే భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో శరణు ఘోషలను పఠిస్తారని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శుక్రవారం 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో శ్రీధర్మశాస్త్ర సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భక్తి, శాంతి, రక్షణకు మార్గం అయ్యప్ప శరణమని అన్నారు. అయ్యప్ప స్వామి కరుణా కటాక్షలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. అంతకు ముందు స్థానిక హనుమాన్ దేవాలయంలో స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, సూరారం డివిజన్ అధ్యక్షులు వుప్పాల భాస్కర్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు వరద రాజు, శ్రీశైలం యాదవ్, నరేష్, రాము ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సైనికుడు మురళీనాయక్‌కు నివాళి

### రవిప్రసాద్ గౌడ్, బీజేపీ కార్యవర్గ సభ్యులు..




సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారత సైన్యంలో సేవలందిస్తూ పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో ఆంధ్రప్రదేశ్ సత్యసాయి జిల్లాకు చెందిన సైనికుడు ముదావత్ మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..

# రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సర్వేజనా ఫౌండేషన్‌తో ఈఎస్సిఐ ఒప్పందం

ఈఎస్సిఐ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వరరావు





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): రోడ్డు ప్రమాదాల నివారణలో కృషి చేస్తూ పౌరుల ప్రాణాలను కాపాడుతున్న సర్వేజనా ఫౌండేషన్ తో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ అఫ్ ఇండియా శుక్రవారం 9 మే , 2025న అవగాహనా ఒప్పందం చేసుకుంది. ఎస్కీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు సర్వేజనా ఫౌండేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ బి. జనార్ధన్ రెడ్డి ల మధ్య ఈ అవగాహనా ఒప్పందం జరిగింది. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా లోని సివిల్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్ విభాగంతో పాటుగా ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ సెల్ ఏడాది పొడుగునా నిర్వహించే ప్రతి శిక్షణా కార్యక్రమలో ఒక పూర్తి స్థాయి సెషన్ ను రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కేటాయిస్తామని, ఇందులో సర్వేజనా ఫౌండేషన్ లోని సభ్యులతో పాటుగా రవాణా శాఖ అధికారులు, డాక్టర్లు, లాయర్లు, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో కూడిన ఫ్యాకల్టీ సభ్యులు రోడ్డు ప్రమాదాల నివారణలో కృషి చేస్తారని డాక్టర్ రామేశ్వర్ రావు అన్నారు. రోడ్డు సేఫ్టీ పై పాఠశాల, కళాశాల విద్యార్థులు, డ్రైవర్లు, ప్రభుత్వ ఏజెన్సీలు ఇంకా వివిధ రంగాలకు చెందిన వారికి ప్రత్యేక శిక్షణా తరగతులు, డిమాన్ స్ట్రేషన్స్ నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పిస్తామని డాక్టర్ రామేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా సర్వేజనా ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదంలో పడిన మనిషి అత్యంత దురదృష్టవంతుడన్నారు. కొందరు మరణిస్తే, మరికొంతమందికి అవయవాలు పోయి జీవితాంతం బాధ పడతారన్నారు. అజాగ్రత్తతో వాహనం నడిపి ప్రమాదంలో తాను మరణించడమో లేదా గాయ పడటమే కాకుండా ఎదుటి వాడి కుటుంబాన్ని కూడా నాశనం చేసినవాడు అవుతాడని, ఇదెక్కడి న్యాయమన్నారు. ఇండియా లో ప్రతి గంటకు 53 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిలో 19 మంది ప్రాణాలు కోల్పోతుండగా, ప్రతి రోజు జరుగుతున్న 1264 రోడ్డు ప్రమాదాల్లో 462 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఏడాదికి సుమారుగా 4 లక్షల 62 వేల మంది చనిపోతున్నారని, వీరి కుటుంబాలు చెల్లా చెదురుగా అయిపోతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి ప్రధానంగా వాహనాలను ఓవర్ స్పీడ్ తో నడపటం పాటుగా మద్యం మత్తులో వాహనాలను నడపడం, సీట్ బెల్ట్ లేదా హెల్మెట్ ధరించకపోవడం, వాహనాలను ఓవర్ టేకింగ్ చేయడం, రెడ్ లైట్ సిగ్నల్స్ ను జంప్ చేసి ఎదుటివాడిని ప్రమాదానికి గురిచేయడం మొదలైనవన్నీ కారణాలని, , ఇందుకోసం ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఏ.వి. గురువారెడ్డి ఆధ్వర్యంలో సర్వేజనా ఫౌండేషన్ ఏర్పాటు చేశామని, వివిధ డాక్టర్ల బృందంచే ప్రమాదాల నివారణకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్లు జనార్దన్ రెడ్డి తెలిపారు. ఎస్కీ తో అవగాహనా ఒప్పందం పట్ల జనార్దన్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు ఈ సమావేశంలో సర్వేజనా ఫౌండేషన్ తరపున రోడ్ సేఫ్టీ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ కె. సిద్ధార్థ్, జి. అనిల్ పాల్గొనగా, ఎస్కి పక్షాన సి.టి.ఈ హెడ్ డాక్టర్ ఆర్. వెంకట్ రెడ్డి, ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ సెల్ హెడ్ పి.సాయి కిషోర్, కాలేజీ చీఫ్ ఎస్. లక్ష్మి కాంత రావు తదితరులు పాల్గొన్నారు.

# జనని యాత్రను ప్రారంభించిన ఒయాసిస్ ఫెర్టిలిటీ

## సంతాన సాఫల్యతపై అపోహల తొలగించి అవగాహన పెంచడమే ధ్యేయం




హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలో విశ్వసనీయ ఫర్టిలిటి కేర్ చెయిన్ గా పేరు పొందిన ఒయాసిస్ ఫెర్టిలిటీ మే నెలను మదర్స్ మంత్ గా వేడుక చేసుకుంటోంది. అందులో భాగంగా మదర్స్ డేని పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా 30 రోజుల పాటు 30 పట్టణాల్లో 'ఒయాసిస్ జనని యాత్ర' పేరిట ఉచిత మొబైల్ ఫర్టిలిటి క్యాంప్ నిర్వహించనుంది. ఈ కార్యక్రమాన్ని ఒయాసిస్ ఫెర్టిలిటీ సహవ్యవస్థాప కులు, మెడికల్ డైరెక్టర్ డా దుర్గా జి. రావు, సీఈఓ శ్రీ పుష్కరాజ్ షెనాయ్ ప్రారంభించారు. రిప్లేస్మెంట్ రేటు 2.1 కాగా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో ఫెర్టిలిటీ రేట్లు 1.7కు పడిపోవడంతో సంతానలేమి అనేది నిశ్శబ్ధంగా ప్రజారోగ్య సంక్షోభంగా మారింది. దీనికి స్పందనగా,ఒయాసిస్ జనని యాత్ర అనేది ప్రజల్లో తరచూ నిర్లక్ష్యం చేయబడే సంతానలేమి కారణాలపై అవగాహన పెంచడమే లక్ష్యంగా రూపుదిద్దుకున్న అవగాహన కార్యక్రమం, సురక్షిత, పరిశుభ్రమైన శాంపుల్ కలెక్షన్ జోన్లను సంస్థ ఏర్పాటు చేసింది..ముఖ్యంగా సంతానలేమి పై ఇంటరాక్టివ్ సెషన్స్ నిర్వహించనుంది. వయస్సు, ఒత్తిడి, ఆహారం, నిద్ర, పర్యావరణ విషతుల్యాలు, పిల్లలు పుట్టడంలో జాప్యం వంటి అంశాలపై అవగాహన పెంచనుంది. పురుషులలో వంధ్యత్వ సమస్యలు గణనీయంగా పెరగడం ఆందోళన కలిగించే అంశాలలో ఒకటి. ఆధునిక కాలపు ఒత్తిళ్లు, జీవనశైలి, పోషకాలు సరిగా తీసుకోకపోవడం, కాలుష్యాలకు గురి కావడం, డిజిటల్ ఉపకరణాలను పరిమితికి మించి ఉపయోగించడం లాంటివన్నీ దీనికి కారణాలుగా నిలుస్తున్నాయి. సంతానలేమి కేసుల్లో మగవారి అంశాలే 40-50% దాకా ఉంటున్నప్పటికీ, దాన్ని మాత్రం ప్రజలు చాలా తక్కువగానే అర్థం చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం షేర్డ్ ఫెర్టిలిటీ రెస్పాన్సిబిలిటీ అంశంపై ప్యానెల్ చర్చ జరిగింది. ప్రముఖ ఫెర్టిలిటీ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంతాన సాఫల్య సంబంధిత అంశాలను పరిష్కరించుకోవడంలో భర్యాభర్తలిద్దరి ఉమ్మడి పాత్రను వారు నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా ఒయాసిస్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జి. రావు మాట్లాడుతూ, సంతానలేమి అనేది చాలా సందర్భాల్లో నివారించదగినది. సకాలంలో వ్యాధి నిర్ధారణ, ఎవిడెన్స్ బేస్డ్ ట్రీట్మెంట్స్ వల్ల చాలా తేడా ఉంటుంది. సైన్స్ ఆధారిత చికిత్సలు అనేవి రిపడక్టివ్ మెడిసిన్లో వస్తున్న అధునాతన ప్రక్రియలను ఉపయోగించు కుంటాయి. మరింత కచ్చితమైన, వ్యక్తిగతీకరించిన సంరక్షణను అందిస్తాయి. రోగులకు చక్కటి ఫలితాలను అందిస్తాయి. ఒయాసిస్ జనని యాత్ర అనేది ఎక్స్పర్ట్ ఫెర్టిలిటీ కేర్, అవగాహన, ఆశను నేరుగా ఈ రకమైన సేవలను అంతగా పొందలేకపోతున్న ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ఈ వెలితిని భర్తీ చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒయాసిస్ ఫెర్టిలిటీ సీఈఓ పుష్కరాజ్ షెనాయ్ పాల్గొన్నారు.

# ఘనంగా పల్లవి ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం





హయత్ నగర్, మేజర్ న్యూస్: కుంట్లూర్ పల్లవి ఇంజనీరింగ్ కళాశాల 16 వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎరో నాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డా.జి. సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథిగా జే ఎన్ టీ యూ మాజీ రిజిస్టర్ మంజూర్ హుస్సేన్, కాలేజ్ చైర్మన్, ఎం ఎల్ సీ కొమురయ్య, ప్రముఖ గాయని సత్య యామిని, కాలేజ్ డైరెక్టర్లతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ విద్యార్థులు స్టార్టప్ రంగంలో రాణించాలని పిలుపునిచ్చారు. కాలేజ్ చైర్మన్ కొమురయ్య మాట్లాడుతూ విద్యార్థులు షెల్లీ పై దృష్టి సారించి, కాలేజీకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు నవీన్ కుమార్, రామశేషగిరిరావు, ప్రిన్సిపల్ ఎం బి రాజు, ప్రోగ్రాం కన్వీనర్లు నవ్య, ప్రియంవద, హెచ్ ఓ డి లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అభినందనలు తెలియ చేసిన కళాశాల చైర్మైన్ మరియుటి చర్ ఎమ్మెలో శ్రీ మల్కా కొమరయ్య గారు.★ పాటలతో అలరించిన ప్లేబ్యాక్ సింగర్ సత్యయామిని. 162 కుంట్లూర్లోని పల్లవి ఇంజనీరింగ్ కళాశాలలో. 10వ వార్షికోత్స వానికి 3 ముఖ్యఅథితిగా ఎరోనాటికల్ సొసైట్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ శ్రీ. డా అధితిగా మాజి రిజిసాచి)ర్ డా మంజారపస్సేన్ గారు, కళాశాల చైకెట్లకి మరియు టీచర్స్ ఎమ్మెలోస్ తొమల్కా 1సినిగాయని సత్యయామిని కొమరయ్య గారు, ప్రముఖ తెలుగు సిని - యని సతయా హాజరై కళాణాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవీన్ కుమార్, డైరెక్టర్ రామశేషగిరిరావు, ప్రిన్సిపాల్ డా, యం.బి. రాజు గార్లతో కలసి జ్యోతి ప్రజ్వళనలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా విధ్యార్థులనుద్దేశించి డా జి. సతీష్ రెడ్డి నాయుట్లాడుతూ. రాజాను రోజులో భారతదేశం అంకాలజీ హూలక గా మాఘముని, పరిశోదన రంగలో ఇండియా ప్రచురతరంగాలన 3వ స్థానంలో జందని, విధ్యార్థులు స్వాప్ స్వాపప్లలలో పిలుపునిచ్చారు. ల్యా స్పేస్ వ్నీస్ లో ప పని చేసే ఉద్యోగి కడుకు దిగంతర చేసారని, భారత దేశ యువకు 'ఎల్లెన్మాస్క్ సంస్థ స్పేస్ ఎక్స్ 'డు' ప్రారంభించిన స్టార్టప్ ను 'నార్తైన్ ఆహా భిరావిదారని ఇప్పుడు దాని విలువ 1600 కోట్లు అని, అలానే చదువుతున్న విధ్యార్థి (డ్రన్-ఇంజనీరింగ్ రెంబవ సంవత్సరం చదువుతున్న విధా ఓట్ ఫ్లాస్టుస్ వీయిన 15వందల కోట్లు జగదని, స్పేస్ టిలైట్ ఫారుస్ యువత ముందుకు రావాలని దేశనేవ అందుకే ఇంజనీరింగ్ యువత చేయాలని పిలుపు నొచ్చాడు:

# ప్రజలకు అండగా కేంద్ర ప్రభుత్వ పథకాలు

## మోదీ చిత్రపటానికి పాలాబిషేకం



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 09):దేశంలోని ప్రజలందరికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు అండగా నిలుస్తున్నాయని, నరేంద్ర మోదీ పాలన దేశ ప్రజల మనస్సును చూరగొనిందని బీజేపి ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షులు పిట్టల సురేష్ అన్నారు. శుక్రవారం ఫరూక్‌నగర్ మండల పరిధిలోని భూర్గుల గ్రామంలో గావ్‌చలో భస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో బాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెల్లి బీజేపి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాల గురించి వివరించారు. భారతదేశ గౌరవాన్ని పెంపొందించే క్రమంలో మోదీ సర్కార్ నిర్వహిస్తున్న ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా కొనసాగుతుందన్నారు. సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ ప్రజల మన్ననలు పొందుతున్న ప్రధాని మోదీ వెంట యావత్ దేశ ప్రజలు నిలుస్తున్నారన్నారు. అనంతరం ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు కురుమన్న, నాయకులు ప్రశాంత్ ముదిరాజ్, మండల ప్రదాన కార్యదర్శి రగుగౌడ్, లీగల్ అడ్వయిజర్ లింగం, కృష్ణ, మధు, మహేష్, యాదయ్య, శ్రీశైలం, శివ, కరుణాకర్, రమేశ్, జంగయ్య, చంద్రశేఖర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు మొండి చెయ్యి చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



మహేశ్వరం, మేజర్‌న్యూస్( మే 9) :రాజీవ్ యువశక్తి పథకం కింద ఇచ్చే సబ్సిడీలో సిబిల్ స్కోర్ నిబంధన తీసివేయాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు టి యాధిష్ తెలిపారు. శుక్రవారం మండలంలో ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యాధిష్ మాట్లాడుతూ...నిరుదోగ్య యువతకు 5 లక్షల రుణాలు ఇస్తామని ఆశ చూపి , దరఖాస్తూలు తీసుకుని ఇప్పుడు బ్యాంక్ సిబిల్ స్కోర్ పేరిట కర్రీలు పెట్టి నిరుద్యోగులను నిలువునా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అసలే విరుద్యోగులని వారికి సిబిల్ స్కోరు ఎక్కడ ఉంటుదని ఎక్కడ నుండి తీసుకువస్తారని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వానికి చిత్త శుద్దిలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువశక్తి వికాస పథకం కింద దాదాపు 16 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో ప్రభుత్వం కొత్తగా అభ్యర్థులకు సిబిల్ స్కోర్ ఉంటేనే పథకానికి అర్హత ఉంటుందని చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సిబిల్ స్కోర్ పెడితే చాలామంది నిరుద్యోగ యువ కులు నష్టపోయే ప్రమాదం ఉందని, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఉద్దేశ్య పూర్వకంగానే నిరుద్యోగులను మోసం చేయడానికి సిబిల్ స్కోర్ విధానాన్ని తీసుకొచ్చారని అన్నారు. నిజంగా చిత్త శుద్ది ఉంటే ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇచ్చి నిరుద్యోగులకు చేయూత ఇవ్వలని డిమాండ్ చేశారు.

# జలమండలిలో గ్రీన్ బ్రిగ్రేడ్ సింగిల్‌విండో వాటర్ కనెక్షన్ పైప్‌ల కుంభకోణంపై విజిలెన్స్ అధికారులు ధర్యాప్తు చేపట్టాలి : స్వరూపారాణి



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః జలమండలిద్వారా వినియోగదారులకు నూతనంగా మంజూరుచేసే తాగునీటి పైప్‌లైన్ కనెక్షన్‌కోసం గ్రీన్ బ్రిగ్రేడ్ సింగిల్ విండో సెల్ విధానంలో తాగునీటి ఎం.డి.పి.ఈ. బ్లూ కలర్ పైప్‌లైన్‌ల కుంభకోణం దాగి ఉందని, ఈ కుంభకోణాన్ని జలమండలిలోని విజిలెన్స్ అధికారులు నిద్రనుంచి మేల్కొని లోతుగా ధర్యాప్తు చేస్తే కోట్లాది రూపాయల కుంభకోణం బట్టబయలు అవుతుందని ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్.స్వరూపారాణి కోరారు. శుక్రవారం విజయనగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సి.ఆర్.స్వరూపారాణి మాట్లాడుతూ జల మండలి అధికారులు సింగిల్‌విండో విధానాన్ని ప్రవేశపెట్టినప్పటికి,సగం శాతంకుపైగా కాంట్రాక్టర్లు,సంబంధిత వినియోగదారుడికి వాటర్ కనెక్షన్ ఇవ్వకుండ సంబంధిత సెక్ష న్ సిబ్బందినుంచి పూర్తి వివరాలు సేకరించి,తామే వినియోగదారుడికి కనెక్షన్ ఇచ్చినట్లు బిల్లును తయారుచేసి,దర్జాగా జలమండలి నిధులను కొల్లగొడుతున్నారని ఆమె ఆరోపించారు. జలమండలిలో సింగిల్‌విండో విధానం ఉన్నప్పటికి,వాటిని ప్రజలకు పూర్తిస్థాయిలో తగిన అవగాహన కల్పించకపోవడంతో, వినియోగదారుడు కొత్తగా వాటర్ కనెక్షన్‌కోసం సంబంధిత సెక్షన్ కార్యాలయానికి వెళ్ళినప్పుడు, అక్కడి సిబ్బంది వారికి అన్ని తాము చూసుకుంటాం అంటూ ,వారివద్దనుంచి అందిన కాడికి డబ్బులను దండుకుంటున్నారని ఆమె ఆరోపించారు.గ్రీన్ బ్రిగ్రేడ్ సింగిల్‌విండో కాంట్రాక్టర్‌మాత్రం సంబంధిత వినియోగదారుడికి పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వకుండా కొలతలు తీసుకుని,లేబర్ ఛార్జీ,ఎం.డి.పి.ఈ.బ్లూ కలర్ తాగునీటి పైప్‌ల డబ్బులకు దర్జాగా బిల్లును తయారుచేసుకుని,జలమండలి కిందిస్థాయి అధికారులనుంచి క్లియరెన్స్ చేసుకుని,బిల్లుకోసం ఫైనాన్స్ సెల్‌కు పంపి,జలమండలికి సంబంధించిన కోట్లాది రూపాయల నిధులను కొల్లగొడుతున్నారని,విజిలెన్స్ ఉన్నతాధికారులు,ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి, ఈ కుంభకోణంను బట్టబయలు చేయాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ తగిన దృష్టిని కేంద్రీకరించాలని ఆమె కోరారు.

## భారత సైన్యానికి సంఘీభావం ప్రకటించిన రాజీవ్ గాంధీ సధ్భావన యాత్ర స్మారక సమితి



చార్మినార్, మేజర్ న్యూస్: ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా హైదరాబాద్ పాతబస్తీలోని చారిత్రాత్మక చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ సాధ్భావన యాత్ర స్మారక సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి.సి. కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారతీయ సైన్యం ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ను ఎవరూ ఆపలేరని. భారతదేశ రక్షణ కోసం మేమంతా ఒక్కటే. వీర జవానులు ఏ చర్య తీసుకున్నా అందుకు మద్దతుగా వారి వెంట నడవడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొన్నారు, భారతీయ వీర జవానులకు 140 కోట్ల దేశ ప్రజల మద్దతుందని వారు చెప్పారు. కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారిని స్మరించుకుంటూ, వీర జవానులకు దేశం అండగా నిలబడుతుందని ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్కు వారు గట్టిగా హెచ్చరించారు.భారత వీర జవానులకు దేశ ప్రజలందరూ అండగా ఉన్నామని, భారత దేశ సార్వభౌమాధికారం మీద ఎవరు దాడి చేసినా వారిని వదలిపెట్టబోమనే సందేశాన్ని మన వీర జవాన్లు బదులిచ్చారని వారు పేర్కొన్నారు. భారత వీర జవాన్లకు అండగా నిలబడతామని ప్రతిజ్ఞ చేసి వారికి సంఘీభావంగా చార్మినార్ వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జి. కన్నయ్య లాల్, సయెద్ షా ముజాహిద్, బహదూర్పురా, చార్మినార్, చాంద్రాయణగుట్ట, యాకాత్పురా కాంగ్రెస్ ఇంచార్జిలు పులిపాటి రాజేశ్ కుమార్, ముజీబ్ ఉల్లాహ్ షరీఫ్, బోయ నగేష్, కె. రవి రాజ్ తో పాటు శ్యామ్ రావు ముదిరాజ్, ఓం ప్రకాష్ శర్మ, ఎండీ.ఇక్బాల్, జబ్బార్, కె. వెంకటేష్, టీ.చందు, అలీ షాన్, నసీర్ ఫారూకీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాల చెల్లింపు బాధ్యత ప్రభుత్వమే వహించాలి : చంద్రశేఖర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల వేతనాల చెల్లింపులో మున్సిపల్ ఉన్నతాధికారుల వివక్ష చూపుతున్నారని, మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాల చెల్లింపు బాధ్యత ప్రభుత్వమే వహించాలని సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల మార్చి నెల వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రగతి నగర్ లోని నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ఏప్రిల్ మాసంలో 28వ తేదీ పెండింగ్ వేతనాలపై మున్సిపల్ కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహించడం జరిగిందని, ఆ సందర్భంగా కమిషనర్ ప్రమేయంతో మేనేజర్ పవన్ కుమార్ ధర్నాను ఉద్దేశించి పెండింగ్ వేతనాలు మే 2వ తేదీ మార్చి, ఏప్రిల్ రెండు మాసాల వేతనాలు చెల్లిస్తామని వాగ్దానం చేశారన్నారు. కనీసం ఏప్రిల్ నెల వేతనం కూడా పూర్తిగా కార్మికులందరికీ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై మేనేజర్ స్పందిస్తూ హెచ్డిఎఫ్సి బ్యాంకులో మున్సిపల్ నిధులు ఉన్నప్పటికీ బ్యాంకు అధికారులు కార్మికులకు జమ చేయడంలో ఆలస్యం అవుతుందన్నారు. ఈ విషయమై వెంటనే ప్రభుత్వ బ్యాంకుకు నిధులు మల్లించాలని యూనియన్ గా కోరడమైనది. కార్మికుల గ్రూపులకు సంబంధించి అకౌంట్స్ ను యాక్సిస్ బ్యాంకుకు మార్చి ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. పెండింగ్ వేతనాలు విషయమై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్మికులందరూ ఐక్యమై పోరాడుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు నాగశేషు, చిన్న, నరసింహ, మహిపాల్, నాగయ్య, నరసింహ, శీను, అలివేలు, మనీ, లక్ష్మీ, నరసమ్మ తదితర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు కవాతు నిర్వహించిన సౌత్ : వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ఆదేశాలమేరకు శుక్రవారం ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు సమస్యాత్మకమైన ప్రాంతాల్లో సౌత్ -వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్ పర్యవేక్షణలో ఆసిఫ్‌నగర్ ఇన్‌స్పెక్టర్,పలువురు ఎస్.ఐ.లు,ఆర్మీడ్ రిజర్వ్ పోలీసులతోకల్సి మెహిదీపట్నం,ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పెట్రోలింగ్ నిర్వహించారు. శాంతిభద్రతలకు ఏలాంటి విఘాతం కలుగకుండా ఉండేందుకుగాను,డి.సి.పి. జి. చంద్రమోహన్ పర్యవేక్షణలో ముందు జాగ్రత్త చర్యగా పోలీసుల బలగాలచే ఈ పెట్రోలింగ్‌ను నిర్వహించారు.

## ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రి రోగుల సహాయకులకు అన్నదానం చేసిన డా. ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,టి.ఎన్.జి.ఓస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 800 మంది రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ. నేతలు కస్తూరి వేంకటేశ్వర్లు, బి. శంకర్,శ్రీనివాస్‌గౌడ్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కురాడి శ్రీనివాస్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,సభ్యులు ఖాలీద్,వైదిక్, ముఖీమ్ ఖురేషి, శ్రీధర్‌నాయుడు,కె.శ్రీకాంత్,బి. శివకుమార్, చంద్రశేఖర్, ఎ.పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్,మహ్మద్ ముస్తఫా, రాజ్‌కుమార్, ఎం.డి. హబీబ్,ముస్తఫా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ కీర్తిశేషులైఐ తన తల్లిదండ్రుల పేరుమీద వివిధ కార్యక్రమాలను చేపడుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని,తన కుటుంబ సభ్యులు, స్నేహితులు,తోటి ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో ఆనేక కార్యక్రమాలను విజయవంత ంగా నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు.

### రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలి

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇ. చంద్రశేఖర్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నది. ఈ మేరకు శుక్రవారం టి.డబ్ల్యూ.జె.ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి ఇ. చంద్రశేఖర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటనను స్వాగతిస్తున్నామన్నారు. అయితే గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు ముందుగా ప్రాధాన్యత ఇస్తామనే ప్రకటన మంచిదే అయినా పట్టణ ప్రాంతాలలో పనిచేసే జర్నలిస్టులకు కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలన్నారు. రాష్టంలోని పట్టణాల్లో పని చేసే ఎంతో మంది జర్నలిస్టులు ఇండ్లు, ఇళ్ల స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇండ్లు, ఇళ్ల స్థలాలు వస్తాయని జర్నలిస్టులు ఆశతో ఉన్నారన్నారు. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయి జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు.

## పదిలో...ఉత్తీర్ణులైన విద్యార్థులకు సన్మానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి ఆర్టీసీ కాలనీ మహమ్మదియా మసీదు ఆధ్వర్యంలో పదవ తరగతి పాసైన విద్యార్థులను శుక్రవారం అభినందించారు. మసీదులో జుమ్మా ప్రార్థనల తరువాత ఈ వేడుక నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ బషీర్ అహ్మద్ ఖాద్రీ సాహేబ్, మొహమ్మద్ మునావర్ అలీ,షా సుల్తాని నిజామి సాహేబ్, మౌలానా ముఫ్తీ మొహ మ్మద్ సవార్ సాహే బ్ తదితరులు విద్యార్థులను శాలువాతో సన్మానించి, అభినందించారు.



# నకిలీ స్కిన్-హెయిర్ ఉత్పత్తులను అందజేస్తామంటూ అమాయకులను మోసం చేస్తున్న ఘరానా మోసగాళ్లను పట్టుకున్న నగర సైబర్ క్రైమ్ పోలీసులు

Cr.no : 153/2024



Cr.no 381/2025






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః దేశ వ్యాప్తంగా 313 కేసుల్లో 53 కేసులను తెలంగాణలో గుర్తించి,స్కిన్,హెయిర్ కేర్‌కు సంబంధించిన పేరుగాంచిన కంపెనీ బ్రాండ్ల ఉత్పతులంటూ అమాయకులను నమ్మించి, చివరికి నకిలీ ఉత్పత్తులను అందజేస్తూ,దేశ వ్యాప్తంగా పలు మోసాలకు పాల్పడుతూ తిప్పించుకుని తిరుగుతున్న 24మంది ఘరానా మోసగాళ్లను నగర సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు కావడం జరిగిందని, వారివద్దనుంచి,కోటి ,49లక్షల రిఫైండ్‌ను స్వాధీనం చేసుకున్నట్లు నగర సైబర్ క్రైమ్ డి.సి.పి. దార కవిత తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆమె వెల్లడించారు. నగరానికి చెందిన ఓ బాధిత డాక్టర్ తమకు ఇచ్చిన ఫిర్యాదులో నకిలీ స్కిన్ సోప్‌లను వెబ్‌సైట్‌లోచూసి, నిండా మోసపోయాడని,తమ సంస్థలో డబ్బులు పెట్టుబడి పెడితే, 70శాతం మేరకు అధిక లాభాన్ని పొందవచ్చంటూ ఫెస్‌బుక్‌లో మెసెజ్‌ను చూసి, తాను మోసపోయామంటూ తమకు ఫిర్యాదులు అందడంతో, తమ పోలీసులు మోసగాళ్ళ భరతం పట్టేందుకు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి,పలువురిని అరెస్టుచేయడం జరిగిందని,దేశ వ్యాప్తంగా మోసానికి పాల్పడిన 24 మంది ఘరానా మోసగాళ్ళు అరెస్టు కావడం జరిగిందని, అరెస్టు కావడిన నిందితులనుంచి 1 మొబైల్‌లను,38 చెక్కు బుక్కులు,29 డెబిట్ కార్డులు,20 సిమ్ కార్డులు,8 బ్యాంక్ పాస్ బుక్కులు,సైపింగ్ మిషన్లు,పాన్ కార్డులు,ల్యాప్‌టాప్‌లతోపాటు కోటి,49లక్షలను రికవరీ చేసినట్లు డి.సి.పి. దార కవిత తెలిపారు. ఽఈ కేసును నగర సైబర్ క్రైమ్ పోలీసులు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద క్యాన్సర్ అవగాహన పరుగుకు గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్2025 8వ ఎడిషన్‌కు శ్రీకారం

- హైబ్రిడ్ మోడ్లో అక్టోబర్ 12, 2025న నిర్వహణ
- ఫిజికల్, వర్చువల్ పరంగా అవకాశం
- 130 దేశాల నుంచి రెండు లక్షల మందికిపైగా పాల్గొననున్నట్లు అంచనా




జూబ్లీహిల్స్ , మేజర్ న్యూస్: గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ (గ్లోబల్ రీసెర్చ్ అండ్ క్యాన్సర్ ఎడ్యుకేషన్) ఆధ్వర్యంలో క్వాంబియంట్ డెవలపర్స్ గ్లోబల్ గ్రేస్ క్యాన్సర్ రన్ (జిజీసీఆర్)2025 ను ఎవర్నార్త్ పైన అనుబంధం తో నిర్వహించనున్నారు . హోటల్ దస్పల్లా, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ లో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమం లో పోస్టర్ ఆవిష్కరించారు ప్రపంచంలోనే అతిపెద్ద క్యాన్సర్ అవగాహన పరుగుగా ఇది పేరుగాంచింది. ఈ ఏడాది యొక్క థీమ్: రన్ ఫర్ గ్రేస్ అండ్ స్క్రీన్ ఫర్ లైఫ్ ఈ రన్ అక్టోబర్ 12న హైబ్రిడ్ మోడ్ లో నిర్వహించబడుతుంది హైదరాబాద్లో ప్రత్యక్షంగా మరియు ప్రపంచం నలుమూలల నుంచి వర్చువల్గా పాల్గొనవచ్చు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు: డా. అలగు వర్షిని, , కార్యదర్శి, తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ముఖ్య అతిథి శిల్పా రెడ్డి, మిసెస్ ఇండియా, మోడల్, ఫ్యాషన్ డిజైనర్, సామాజిక కార్యకర్త గెస్ట్ ఆఫ్ హానర్ డా. చినబాబు సుంకవల్లి, సీనియర్ కన్సల్టెంట్, రోబోటిక్ సర్జికల్ ఆంకాలజిస్ట్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు. కార్యక్రమానికి డా. సుజాతారావు, డా. ప్రమీల చినబాబు, విజయ్ గారు, యోగేంద్రనాథ్ గారు, భరణేంద్ర నల్లమొట్టు, అశోక్ వెంకటాచలం తదితరులు హాజరయ్యారు.

జాతీయ క్యాన్సర్ వారం సందర్భంగా 70,000 బాలికలకు అవగాహన కల్పించాం. ఈసారి మా సంస్థ నుండి 10,000 విద్యార్థులను రన్కు పంపిస్తాం. క్యాన్సర్ గురించి ధైర్యంగా మాట్లాడాలి, అని డా. అలగు వర్షిని అన్నారు. ఆహారం మనకు ఔషధంగా మారొచ్చు లేదా విషంగా మారొచ్చు. ప్రాసెస్డ్ ఫుడ్ను తప్పించాలి. శరీరాన్ని వినాలి. అవసరమైన వారికి స్క్రీనింగ్ టెస్టులను గిఫ్ట్ చేయొచ్చు, అన్నారు శిల్పా రెడ్డి. క్యాన్సర్ తక్షణమయిన మరణదండన కాదు. తొలిదశలో గుర్తిస్తే, చికిత్స సాధ్యమే. ఈ పరుగులో పాల్గొనడం వల్ల ఆరోగ్యవంతమైన జీవనశైలిని ప్రోత్సహిస్తాం, అలాగే వెనుకబడిన వారికి ఇంటివద్దనే ఉచితంగా స్క్రీనింగ్ అందించవచ్చు, అన్నారు డా. చినబాబు సుంకవల్లి.

రన్ వివరాలు:
ఫిజికల్ రన్ స్థలం: గచ్చిబౌలి, హైదరాబాద్
స్థానికంగా పాల్గొనబోయే వారు: 30,00040,000 మంది, అందులో 10,000 నవోదయ విద్యార్థులు
రన్ కేటగిరీలు: 2కె, 5కె, 10కె
నమోదు ఫీజు:ఛ600 2కె, ఛ800 5కె,ఛ1200 10కె. నమోదు కోసం సందర్శించండి: ..
ఇప్పటి వరకూ ప్రభావం:
11 సంవత్సరాల్లో 1.4 కోట్ల మందికి పైగా ఉచిత స్క్రీనింగ్ చేయడం జరిగింది.

# మొబైల్‌లను దొంగిస్తున్న ఇద్దరు ఘరానా దొంగలను అరెస్టు చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః జంట నగరంలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్‌లను తస్కరించి,తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు ఘరానా మొబైల్ స్నాచర్లను అరెస్టుచేసి,వారివద్దనుంచి ఓ హోండా షైన్ ద్విచక్రవాహనంను స్వాధీనం చేసుకున్నట్లు జూబ్లీహిల్స్ పోలీసులు తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఇన్‌స్పెక్టర్ కె.వేంకటేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం....ఆగాపురాకు చెందిన ఆటో డ్రైవర్ నసీర్ ఖాన్ (24),అఫ్జల్‌సాగర్‌కు చెందిన ఇర్ఫాన్ ఖాన్ (30)లు స్నేహితులు.వీరిద్దరు జల్సాలకు బానిసై, ఎంతో చాకచక్యంగా ద్విచక్రవాహనంమీద వెళ్ళుతూ,పాదాచారులనుంచి మొబైల్ పోన్లను తస్కరించి,తప్పించుకుని తిరగుతున్నారు.వీరిద్దరుకల్సి నగరంలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ స్నాచింగ్‌లకు పాల్పడినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. తమ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా, అనుమానంమీద వారిని ప్రశ్నించగా, చేసిన నేరాలను ఒప్పుకోవడంతో వారిద్దరిని అరెస్టుచేసి,వారివద్దనుంచి ఓ ద్విచక్రవాహనం,మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ కేసును బంజారహిల్స్ డివిజన్ ఏ.సి.పి. పర్యవేక్షణలో,అదనపు ఇన్‌స్పెక్టర్ ఆర్.మధుసూన్ టీమ్‌ల ఆధ్వర్యంలో చేపట్టారు.

# హెల్త్ సబ్‌సెంటర్ నిర్మాణ పనులు పరిశీలన



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 09):
ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హెల్త్ సబ్‌సెంటర్ పనులను శుక్రవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం పేదల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం విషయంలో అధిక ప్రాదాన్యతనిస్తూ అందుకు అనుగుణంగా ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు శ్యాంసుందర్, నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, అంబటి రాజు, శివలింగం, అందె మోహన్, శ్రీనివాస్, ఖదీర్, శ్రీశైలం, వెంకటేశ్ గుప్తా, పులిమామిడి రాజేశ్ గౌడ్, రాము ముదిరాజ్, అజయ్, రాహుల్, సాయికిరణ్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# ఆ మామిడి పండ్లు యమ డేంజర్!

కీసర, మేజర్‌న్యూస్, (మే 09): పురాణాల్లో భాగంగా శ్రీకృష్ణ దేవరాయల తల్లి అనారోగ్యంకు గురై మంచాన పడింది. అయితే ఆమె చివరగా తన కుమారుడిని ఓ కోరిక కోరింది. ఆ కోరిక ఎం అంటే తనకు మామిడి పండు తినాలన్న దృఢమైన కోరికను కుమారుడు శ్రీ కృష్ణ దేవరాయల ముందుంచింది. అయితే ఆమె కోరిక సమయంలో డిసెంబర్ మాసం. అయితే ఆ తల్లి కోరిక మేరకు కృష్ణ దేవరాయలు తన సైనికులను అన్ని మూలలకు పంపారు. కాని ఫలితం లేకపోయింది. చివరకు అతన్ని తల్లికి మామిడి పండు తినాలన్న కోరిక తీరకుండా మరణించింది. దీంతో అప్పటి నుంచి కృష్ణ దేవరాయలు తన తల్లి జయంతి రోజు బంగారు మామిడి పండ్లను తయారీ చేయించి ప్రజలకు పంచుతూ వచ్చారన్నది చరిత్ర. దీన్నిబట్టి పండ్లలో మామిడి పండ్లకు ఉన్న ప్రత్యేకత ఏమిటో గ్రహించవచ్చు. అయితే అటువంటి మామిడి పండ్లు ప్రస్తుతం రసాయాన పండ్లుగా మారాయి. ప్రస్తుతం వీటిని తింటే అమృతమైన మధురమేమో కాని.. రోగాల బారిన పడటం ఖాయమంటున్నారు అధికారులు. వేసవి వచ్చిందంటే చాలు ప్రతి ఒక్కరికి గుర్తు వచ్చేది మామిడి పండు. ఈ పండ్లను పసిపిల్లవాడి నుంచి పండు ముసలి వరకు ఇష్టపడుతారు. అందుకే మామిడి అంటే ఫలరాజుగా పిలువబడుతుంది. అయితే ఇంత వరకు బాగానే ఉన్నా.. ప్రస్తుతం మామిడి పండ్లను తినేవాళ్లు ఆ మామిడి పండ్లు సహజసిద్ధంగా పండినవా లేక కృత్రిమ రసాయన కార్బైడ్తో పండించిన మామిడి పండ్లా అనేది కచ్చితంగా తెలుసుకోవాలి. లేకపోతే వాటిని తినగానే మన ఆరోగ్యం గుల్ల కావడం ఖాయం. ముఖ్యంగా మామిడి పండ్లను కార్బైట్ తో మాగపెడితే ఏమాత్రం ఆరోగ్యానికి మంచిది కాదు. రసాయనాలతో మాగబెట్టిన మామిడి పండ్లు మన ఆరోగ్యం పైన తీవ్ర ప్రభాదాన్ని చూపిస్తాయి. ముఖ్యంగా కార్బైడ్ తో మాగబెట్టిన మామిడి పండ్లను తినడం వల్ల క్యాన్సర్ కారకాలుగా కూడా మారే ప్రమాదం ఉంటుంది.

కృతిమంగా మాగబెట్టిన పండ్లను గుర్తుపట్టడం ఇలా !

కృతిమంగా కార్బైడ్ 1తో మాగబెట్టిన మామిడి పండ్లను తినకూడదు. ఇక బయట మామిడి పండ్లు కొనేవాళ్లు ఆ మామిడి పండ్లు కార్బైడ్ తో పండించినవా లేక సహజంగా పండినవా అనేది తెలుసుకోవడం పెద్ద కష్టమేమి కాదు.